RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 420 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 13 మే 2025 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



## రష్యా మరో ఆఫర్..

## భారత్‌కు ఎస్-500

- ఎస్-500 క్షిపణి విధ్వంసక వ్యవస్థను కూడా అందించేందుకు రష్యా ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది
- దేశీయంగా వీటిని తయారు చేద్దామని ప్రతిపాదించినట్టు సమాచారం.
- భూవాతావరణంలో వచ్చే దాదాపు అన్ని రకాల టార్గెట్స్‌ను నాశనం చేయగలిగే సామర్థ్యం దీని సొంతం.

# హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసడర్లుగా మారండి

- సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో జీసీసీ హబ్‌గా హైదరాబాద్
- ఏఐ-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారింది
- కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు
- మరిన్ని ప్రపంచస్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది
- రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయి
- ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నం




**హైదరాబాద్**

సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏఐ-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచస్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. నానక్ రామ్ గూడలో సొనాటా సాఫ్ట్ వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించుకున్న సందర్భంగా యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక %ూ×%ని ఉపయోగించి పర్యావరణ వ్యవస్థలను - మిగతా3లో




## కరాచీలోని క్షిపణి స్థావరంపై భారత్ దాడి

- ఐఏఎఫ్ అధికారి వెల్లడి
- అక్కడున్న సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణి స్థావరానికి నష్టం
- 'మా వైమానిక రక్షణ సంసిద్ధత సైనిక స్థావరాలకు లేదా పౌరులకు భూమిపై ఎలాంటి నష్టం జరుగకుండా చూసుకున్నది
- అయితే, శత్రువు మరోసారి బలప్రదర్శనకు దిగాడు. పోరాటం కోరుకున్నాడు.



## గతకొన్నేళ్లుగా ఉగ్రవాదం తీరులో మార్పు వచ్చింది

- లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్
- అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారు.
- పర్యాటకులు, భక్తులు, యాత్రికులే లక్ష్యంగా దాడులు చేస్తున్నారు'
- మన ఎయిర్ ఫీల్డ్‌లను, లాజిస్టిక్స్‌ను టార్గెట్ చేయడం చాలా కఠినమైన అంశం

# నాగార్జున సాగర్‌లో మిస్ వరల్డ్ భామల సందడి

- నాగార్జున సాగర్‌లో సుమారు నాలుగు గంటల పాటు పర్యటించనున్నారు.
- వాటర్ బ్యాక్ గ్రౌండ్‌లో స్పెషల్ ఫోటో షూట్
- గులాబ్ జామూన్ లాంటి వంటకాలు రుచి చూపించనున్నారు



**నల్గొండ**

ఇరవై రెండు దేశాల మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు నాగార్జున సాగర్‌లోని బుద్ధవనంలో సందడి చేశారు. వారికి జానపద, గిరిజన నృత్య కళాకారులతో సుందరీమణులకు స్వాగతం పలికారు. బుద్ధపూర్ణిమను పురస్కరించుకొని బుద్ధవనాన్ని అందగత్తెలు సందర్శించారు. బుద్ధ జయంతి సందర్భంగా జరిగే కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షిస్తున్నారు. నాగార్జున సాగర్ వాటర్ బ్యాక్ గ్రౌండ్‌లో స్పెషల్ ఫోటో షూట్‌లో కూడా పాల్గొననున్నారు. నాగార్జున సాగర్‌లో సుమారు నాలుగు గంటల పాటు పర్యటించనున్నారు. విందు అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరనున్నారు. - మిగతా3లో

# ఈడీ తరహాలో హైడ్రా



- హైడ్రా.. ఈ పేరు మళ్లీ మారుమోగుతోంది.
- హైడ్రా కూడా ఈడీ తరహాలో ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తుందని స్పష్టం
- హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో నేరుగా కేసులు నమోదు చేయరన్న రంగనాథ్..
- ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ జరిపిన తర్వాతే కేసులు నమోదు చేస్తాం

**హైదరాబాద్**

హైడ్రా.. ఈ పేరు మళ్లీ మారుమోగుతోంది. ఇటీవలే దీనికి సంబంధించిన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా కూడా ఈడీ తరహాలో ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో కబ్జాలు చేస్తే.. కఠిన చర్యలు ఉంటాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, పార్క్‌లు కబ్జాచేస్తే.. ఈడీ తరహాలో వారి ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తామని హెచ్చరించారు. హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో నేరుగా కేసులు నమోదు చేయరన్న రంగనాథ్.. ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ జరిపిన తర్వాతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నాంపల్లి ఏసీజే ప్రత్యేక కోర్టులో.. హైడ్రా కేసులను విచారణ చేస్తారని వివరించారు. కబ్జా చేసినట్టు నిరూపణ అయితే జైలు శిక్ష పడుతుందని.. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మే 8వ తేదీన హైదరాబాద్‌లో మొట్టమొదటి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. దీన్ని ముఖ్యంగా చెరువులు, పార్కులు, ప్రభుత్వ ఆస్తులు వంటి ముఖ్యమైన ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి ఏర్పాటు చేశారు. - మిగతా3లో



## భారీ ఎన్‌కౌంటర్.. 20 మంది మావోల మృతి

**ఛత్తీస్‌గఢ్**

బీజాపూర్ సరిహద్దుల్లో ప్రాంతాల్లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. సోమవారం భద్రతా బలగాలు- మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇప్పటికే 11 మంది మావోయిస్టుల మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తయినట్లు సమాచారం. దేశంలో మావోయిస్టులను 2026 మార్చి కల్లా ఏరివేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఇటీవల ప్రకటించారు. సల్వాజుడుం పేరుతో 2007లో మావోయిస్టుల ఏరివేతలో నేరుగా కేంద్రం జోక్యం చేసుకునే ప్రక్రియ.. ప్రస్తుతం ఆపరేషన్ కగార్ (ఫైనల్ మిషన్)కు చేరుకుంది.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై ట్రంప్‌నకు షాక్ ఇచ్చిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ :** ఆక్రమిత కాశ్మీర్‌పై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు పాక్ ఆక్రమిత కాశ్మీర్ అంశంపై మధ్యవర్తులు అవసరం లేదని ప్రధాని తేల్చి చెప్పారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌కు అప్పగించడం మినహా పాకిస్థాన్‌కు మరో మార్గం లేదని ఆయన అన్నారు. కాశ్మీర్ అంశం పరిష్కరించు కునేందుకు తాము మధ్యవర్తిత్వం వహిస్తామని అమెరికా చెప్పిన వేళ ప్రధాని వ్యాఖ్యలు ఒక్కసారిగా హీటెక్కించాయి. కాశ్మీర్ విషయంలో భారత్ వైఖరి ఎప్పుడూ ఒక్కటేనని మోదీ కుండ బద్దలు కొట్టారు. కాశ్మీర్ విషయంలో ఇంతకు మించి మాట్లాడేదేమీ లేదని సుస్పష్టం చేశారు. ఉగ్రవాదులను అప్పగించే విషయంపై పాక్ మాట్లాడితే.. మేమూ మాట్లాడు తామని ప్రధాని మోదీ చెప్పారు. ఇక త్రివిధ దళాల అధిపతులకు మోదీ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిసిపోలేదని అన్నారు. పాక్ దాడులకు దిగితే, భారత్ సైతం ఎదురుదాడి చేస్తుందని ప్రధాని మోదీ హెచ్చరించారు. పాక్ కాల్పులకు దిగితే గట్టిగా బదులివ్వండంటూ త్రివిధ దళాల అధిపతులకు ప్రధాని మోదీ సూచించారు. అటు నుంచి తుపాకీ గుళ్లు వస్తే భారత్ నుంచి మిస్సైల్స్ ప్రయోగించాలని తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌తో ప్రపంచానికి కొత్త సందేశం పంపామన్నారు. ఉగ్ర శిబిరాల సహా హెడ్ క్వార్టర్స్‌ను ధ్వంసం చేశామని చెప్పారు. వైమానిక దాడుల తర్వాత పాకిస్థాన్ చేతులెత్తేసిందని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందాన్ని సీమాంతర ఉగ్రవాదంతో ముడిపెట్టామని.. ఉగ్రదాడులు ఆగే వరకు ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మరోవైపు భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఆదివారం అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. ప్రధాని మోదీ నివాసంలో జరిగిన ఈ భేటీకి త్రివిధ దళాల అధిపతులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జయశంకర్ హాజరయ్యారు. అత్యున్నత స్థాయి అధికారులతో జరిగిన ఈ సమావేశంలో ప్రధాని మోదీ పైవిధంగా స్పందించారు. ఇక వరుసగా నాలుగు రోజులు పాటు పాకిస్థాన్ క్షిపణులు, డ్రోనులతో



భారత్‌పై దాడులకు తెగబడింది. వీటిని భారత్ తిప్పికొట్టింది. ఇంతలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణను ఆయన ప్రకటించారు. ఆ తర్వాత భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కాల్పులు విరమణను ఇరు దేశాలు పాటిస్తున్నాయంటూ ఆయన కీలక ప్రకటన చేశారు. అయితే ఈ ప్రకటన చేసిన కొన్ని గంటలకే పాకిస్థాన్ తన తెంపరితనాన్ని మరోసారి చాటింది. భారత్ సరిహద్దు భూభాగంలోకి కాల్పులు జరిపింది. వీటిని భారత్ సైన్యం తిప్పికొంది. ఇలాంటి పరిస్థితులు నెలకొన్న వేళ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. పార్లమెంట్ ఉభయ సభల సమావేశాలు ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఇదే అంశంపై ఇప్పటికే ప్రధాని మోదీకి ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సైతం లేఖ రాసిన విషయం విధితమే.

ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. దీంతో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా స్పందించింది. ఆ క్రమంలో భారత్‌కు వ్యతిరేకంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి.

అలాంటి వేళ పాకిస్థాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదులే లక్ష్యంగా దాడులు నిర్వహించింది. దీనికి ఆపరేషన్ సిందూర్ అని భారత్ పేరు పెట్టింది. ఈ దాడి తర్వాత భారత్‌లోని సరిహద్దు వెంబడి ఉన్న రాష్ట్రాలపైకి పాకిస్థాన్ క్షిపణులు, డ్రోనులతో దాడులకు తెగబడింది. వాటిని భారత్ తిప్పి కొట్టింది. ఈ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య యుద్ధం తప్పదన్నట్లుగా పరిస్థితులు వేడెక్కాయి. అలాంటి వేళ అమెరికా జోక్యం చేసుకొని ఈ రెండు దేశాల కాల్పుల విరమణ పాటిస్తాయని స్పష్టం చేసింది.

# యూపీలో డిఫెన్స్ కారిడార్


**లక్నో :** భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, భారత్ తన సైనిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగు వేసింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో, యూపీ డిఫెన్స్ కారిడార్‌లోని ఆరు నోడ్‌ల లో ఒకటిగా, బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి తయారీ యూనిట్‌ను స్థాపించింది. రూ.300 కోట్ల పెట్టుబడితో నిర్మితమైన ఈ యూనిట్ ప్రారంభమైంది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ నేతృత్వంలో ఏర్పాటైన ఈ యూనిట్, రక్షణ రంగంలో స్వావలంబనను సాధించాలన్న భారత్ లక్ష్యానికి ఒక సంచలనాత్మక ముందడుగుగా పరిగణించబడుతోంది. లక్నోలోని ఈ బ్రహ్మోస్ తయారీ యూనిట్ నిర్మాణం కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో పూర్తయింది. ఇది రాష్ట్ర ప్రభుత్వం, బ్రహ్మోస్ ఏరోస్పేస్ సమర్థతను ప్రదర్శిస్తుంది. డిసెంబర్ 2021లో ఉత్తరప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌వేస్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ ప్రాజెక్ట్ కోసం 80 హెక్టార్ల భూమిని ఉచితంగా కేటాయించింది. శ్రీహరి ప్రతాప్ షాహి ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను నిశితంగా పర్యవేక్షించి, రికార్డు సమయంలో పూర్తి చేసింది. ఈ యూనిట్ బ్రహ్మోస్ క్షిపణులతో పాటు ఇతర రక్షణ పరికరాల ఉత్పత్తికి కూడా వేదికగా మారనుంది, లక్నోను రక్షణ తయారీ రంగంలో కొత్త గుర్తింపును సాధించే కేంద్రంగా నిలిపే అవకాశం ఉంది. బ్రహ్మోస్ క్షిపణి భారత్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ రష్యాకు చెందిన ఔఖూ మాషినోస్ట్రోయెని సంయుక్త సహకారంతో రూపొందిన అత్యంత శక్తివంతమైన సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి. ఈ జాయింట్ వెంచర్‌లో భారత్ 50.5%, రష్యా 49.5% వాటాను కలిగి ఉంది, ఇది భారత ప్రభుత్వం విదేశీ ప్రభుత్వంతో చేపట్టిన తొలి రక్షణ సహకార సంస్థగా నిలిచింది. 'బ్రహ్మోస్' పేరు భారత్ యొక్క బ్రహ్మపుత్ర నది (బలం), రష్యా మోస్క్వా నది (శాంతి) నుంచి ఉద్భవించింది. 290?400 కిలోమీటర్ల పరిధి, మ్యాక్ 2.8 వేగం, 200?300 కిలోల వార్‌హెడ్‌తో, బ్రహ్మోస్ శత్రు రక్షణ



వ్యవస్థలను ఛేదించగల సామర్థ్యంతో ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన క్షిపణులలో ఒకటిగా పరిగణించబడుతుంది. భారత్?పాకిస్థాన్ సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో, లక్నోలో బ్రహ్మోస్ యూనిట్ స్థాపన భారత్ జాతీయ భద్రతను బలోపేతం చేసే కీలక చర్యగా పరిగణించబడుతోంది. ఈ యూనిట్ బ్రహ్మోస్ క్షిపణుల ఉత్పత్తిని వేగవంతం చేయడం ద్వారా భారత సైన్యం యొక్క సన్నద్ధతను మరింత పటిష్ఠం చేస్తుంది. అదనంగా, ఈ ప్రాజెక్ట్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధికి ఊతం ఇస్తుంది. ఈ యూనిట్ సుమారు 500 మంది ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులకు ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది, అలాగే వేలాది నైపుణ్యం కలిగిన, సాధారణ కార్మికులకు పరోక్ష ఉపాధిని అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ యూపీలో ఏరోస్పేస్ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి, ఆధునిక తయారీ సాంకేతికతలను రాష్ట్రంలోకి తీసుకురావడానికి దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. లక్నోలోని బ్రహ్మోస్ యూనిట్ ఉత్తరప్రదేశ్‌లో అధునాతన రక్షణ తయారీ రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ యూనిట్ రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ పరిశ్రమలకు కొత్త ఊపును అందిస్తుంది. స్థానిక సంస్థలకు సాంకేతిక అభివృద్ధి, వ్యాపార అవకాశాలను సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా యూపీ డిఫెన్స్ కారిడార్ భారత్ యొక్క రక్షణ తయారీ రంగంలో కీలక కేంద్రంగా రూపొందుతోంది, ఇది జాతీయ భద్రత, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది. అదనంగా, ఈ యూనిట్ భవిష్యత్తులో ఇతర రక్షణ పరికరాల ఉత్పత్తిని కూడా చేపట్టే అవకాశం ఉంది, ఇది రాష్ట్రాన్ని రక్షణ ఆవిష్కరణల కేంద్రంగా మార్చవచ్చు.

# గతకొన్నేళ్లుగా ఉగ్రవాదం తీరులో మార్పు వచ్చింది

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ త్రివిధ దళాలు మీడియా సమావేశం నిర్వహించి ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉగ్రవాదుల స్వభావం మారిపోయిందని ఈ సందర్భంగా లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ అన్నారు. 'గత కొన్నేళ్లుగా ఉగ్రవాదం తీరులో మార్పు వచ్చింది. ఉగ్రవాదులు తమ స్వభావాన్ని మార్చుకున్నారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. పర్యాటకులు, భక్తులు, యాత్రికులే లక్ష్యంగా దాడులు చేస్తున్నారు' అని రాజీవ్ ఘాయ్ పేర్కొన్నారు. ఆ సమావేశంలో లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ మాట్లాడుతూ ఓ క్రికెట్ స్టోరీ చెప్పారు. మన ఎయిర్ ఫీల్డ్‌లను, లాజిస్టిక్స్‌ను టార్గెట్ చేయడం చాలా కఠినమైన అంశమన్నారు. ఆ అంశాన్ని ఆయన వివరిస్తూ ఓ క్రికెట్ సంఘటన గుర్తు చేశారు. అయితే ఇవాళ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్టుల నుంచి రిటైర్ అయ్యారని, అతను తనకు ఫేవరేట్ క్రికెటర్ అని తెలిపారు. ఇక 1970 దశకంలో యాషెస్ సిరీస్ ఒకటి జరిగిందని, ఆస్ట్రేలియాకు చెందిన ఇద్దరు బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లను



ముచ్చమటలు పట్టించారన్నారు. ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్‌ను ఆస్ట్రేలియా బౌలర్లు జెఫ్ థాంప్సన్, డెన్నిస్ లిల్లీలు కూల్చేశారన్నారు. ఆ సమయంలో ఆస్ట్రేలియాలో ఓ నానుడి వచ్చిందని, యాషెస్ టు యాసెస్, డస్ట్ టు డస్ట్, ఇఫ్ థామో డోంట్ గెట్ యా, లిల్లీ మస్ట్ అన్న ప్రావర్బ్ పుట్టింద న్నారు. అంటే ఒకవేళ జెఫ్ థాంప్సన్‌ను తప్పించుకున్నా.. డెన్నిస్ లిల్లీకి బ్యాటర్ చిక్కాల్సిందే అన్న రీతిలో ఆ స్టేట్మెంట్ ఉంది. ఈ అంశాన్ని పరిశీలిస్తే, నేను చెప్పేది మీకు అర్థం అవుతుందని, ఒకవేళ అన్ని పొరలు దాటినా.. ఈ వ్యవస్థలోని ఏదో ఒక దగ్గర గట్టి ప్రతిఘటన తప్పదని పాకిస్థాన్‌కు తనదైన స్టయిల్‌లో ఘాయ్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ గురించి ఇవాళ త్రివిధ దళాలు మీడియా సమావేశం నిర్వహించాయి. మూడు దళాలకు చెందిన డీజీఎంవోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ఫైట్ చేసినట్లు తెలిపారు. ఉగ్రవాదులను టార్గెట్ చేసిన సమయంలో పాకిస్థాన్ మిలిటరీ జోక్యం చేసుకున్నదని, ఉగ్రవాదులకు అనుకూలంగా వ్యతిరేకించిందని, అందుకే తాము రెస్పాండ్ అయినట్లు వారు వివరించారు.

## కరాచీలోని క్షిపణి స్థావరంపై భారత్ దాడి




**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో చేపట్టిన సైనిక దాడిలో పాకిస్థాన్‌కు భారత్ చుక్కలు చూపించింది. సరిహద్దులో ఉద్రిక్తతలు పెంచిన ఆ దేశానికి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్) ధీటుగా బదులిచ్చింది. కరాచీ సమీపంలోని కీలకమైన సైనిక స్థావరం మాలిర్ కంటోన్మెంట్‌పై దాడి చేసింది. అక్కడున్న సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణి స్థావరానికి నష్టం కలిగించింది. కాగా, సోమవారం త్రివిధ దళాధికారుల మీడియా సమావేశం సందర్భంగా ఎయిర్ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్, ఎయిర్ మార్షల్ కేకే భారతి దీనిని ధృవీకరించారు. పాకిస్థాన్ డ్రోన్, యూఏవీ దాడులకు ప్రతిస్పందనగా ఆ దేశ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. 'మా వైమానిక రక్షణ సంసిద్ధత సైనిక స్థావరాలకు లేదా పౌరులకు భూమిపై ఎలాంటి నష్టం జరుగకుండా చూసుకున్నది. అయితే, శత్రువు మరోసారి బలప్రదర్శనకు దిగాడు. పోరాటం కోరుకున్నాడు. దానికి మేం సిద్ధంగా ఉన్నాం. కచ్చితమైన ప్రతిస్పందనలో మరోసారి అతడి (పాకిస్థాన్) సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాం. మాలిర్ కంటోన్మెంట్‌లోని ఎస్ఏఎం (సర్ఫేస్-టు-ఎయిర్ క్షిపణి) స్థావరం కూడా ఇందులో ఉన్నది' అని మీడియాకు వెల్లడించారు. భారత వైమానిక దాడుల్లో పాకిస్థాన్‌లోని సర్గోధా, రహీం యార్ ఖాన్, చక్లాలాలోని నూర్ ఖాన్, సుక్కూర్, భోలారి, జకోబాబాద్ వైమానిక స్థావరాలకు గణనీయంగా నష్టం జరిగిందని ఆధారాలతో సహా ఆయన వివరించారు.

## రష్యా మరో ఆఫర్.. భారత్‌కు ఎస్-500



ఇంటర్నెట్ డెస్క్: భారత గగనతల రక్షణ వ్యవస్థకు ఎస్-400 సిస్టమ్ కీలకంగా మారింది. పాక్ ప్రయోగించిన మిసైళ్లు, మొదలు అనేక గగనతల దాడులను ఎస్-400 సమర్థవంతంగా తిప్పికొట్టింది. అయితే, ఇంతకు మించిన సామర్థ్యం గల ఎస్-500 క్షిపణి విధ్వంసక వ్యవస్థను కూడా అందించేందుకు రష్యా ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. దేశీయంగా వీటిని తయారు చేద్దామని ప్రతిపాదించినట్టు సమాచారం.

**ఏమిటీ ఎస్-500**

ఎస్-400 కంటే ఎక్కువ సామర్థ్యంతో ఎస్-500ను రూపొందించారు.. నిపుణులు చెప్పేదాని ప్రకారం, బహుళ దశలు కలిగిన ఈ వ్యవస్థ శత్రుదేశ అస్త్రాలను ధ్వంసం చేయగలదు. అటు అంతరిక్షంలోని టార్గెట్స్ కూడా ధ్వంసం చేయగలదు. భూవాతావరణంలో వచ్చే దాదాపు అన్ని రకాల టార్గెట్స్‌ను నాశనం చేయగలిగే సామర్థ్యం దీని సొంతం. ఫైటర్‌జెట్స్, క్రూయిజ్ మిసైల్స్, హైపర్‌సానిక్ మిసైల్స్, శత్రుదేశ నిఘా శాటిలైట్స్‌ను కూడా తుత్తునియలు చేయగలదు. భూఉపరితలం నుంచి 200 కిలోమీటర్ల పైన ఉన్న టార్గెట్స్‌ను కూడా నాశనం చేయగలిగే సామర్థ్యం దీని సొంతం. మొత్తం 600 కిలోమీటర్ల పరిధిలోని శత్రుదేశ మిసైళ్లు మొదలు విమానాల వరకూ ఏవీ దీని ధాటి ముందు నిలువలేవు. మాక్ 20 వేగంతో వస్తున్న 10 టార్గెట్స్‌ను ఏకకాలంలో ధ్వంసం చేయగల సత్తా దీనికి ఉంది. ఎస్-500ను అల్మాజ్ ఆంటే సంస్థ డిజైన్ చేసింది. 2021లో దీన్ని రష్యా అంతరిక్ష భద్రతా దళంలో ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించిన తొలి రెజిమెంట్ ఇప్పటికే అందుబాటులో ఉంది. ఒక వేళ ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే భారత్ దీన్ని సరిహద్దు రాష్ట్రాలైన పంజాబ్, రాజస్థాన్, ఈశాన్య రాష్ట్రాలు, లద్దాఖ్ అరుణాచల్ ప్రదేశ్‌లతో పాటు తీర ప్రాంతాలై ముంబై, చెన్నై, వైజాగ్ నగరాలకు రక్షణగా మోహరించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా, పాక్ దాడులను తిప్పి కొట్టేందుకు వీలుగా వీటి మోహరింపు ఉంటుందని చెబుతున్నారు.

# భారత్‌కు మద్దతుగా బెలుచిస్తాన్ ఆర్మీ

**ఇస్లామాబాద్ :** భారత్ పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది.. సోమవారం ఇరు దేశాల మధ్య చర్చలు జరగనున్నాయి. ఈ క్రమంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ కీలక ప్రకటన చేసింది. భారత్‌కు మద్దతు ప్రకటించిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ .. పాకిస్తాన్ పై దాడి చేయాలని విజ్ఞప్తి చేసింది. పశ్చిమ సరిహద్దు నుండి మద్దతు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. పాక్‌పై భారత్ నిర్ణయాత్మక చర్య తీసుకుంటే.. పాక్‌పై దాడి చేస్తామని పేర్కొంది.. భారత్ చర్యను మేం స్వాగతిస్తున్నామని.. భారత్‌కు సైనిక శక్తిగా నిలుస్తామని ప్రకటించింది.. పాక్‌ను ఉగ్రవాద దేశంగా గుర్తించాలంటూ కోరింది.పాకిస్తాన్ సైన్యంతో యుద్ధం చేస్తున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ భారతదేశం నుంచి సహాయం కోరుతూ.. ఆదివారం లేఖ రాసింది.. భారతదేశం పాకిస్తాన్ పై దాడి చేయాలని కోరింది. భారతదేశం ఒక అడుగు ముందుకు వేయాలి.. పశ్చిమ దేశాల నుండి దానిని నాశనం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఏ దేశానికీ కీలుబొమ్మ కాదని, ప్రాంతీయ సైనిక.. రాజకీయ సమీకరణాలలో నిర్ణయాత్మక పార్టీగా ఎదిగిందని స్పష్టం చేసింది.పాకిస్తాన్ శాంతి ? కాల్పుల విరమణ ప్రకటనలను తప్పుడు ప్రచారం.. మోసంగా అభివర్ణించింది. ఇది పాకిస్తాన్ వ్యూహాత్మక చర్య మాత్రమే అని లేఖలో పేర్కొంది. పాకిస్తాన్ మాటలకు బలైపోవద్దని, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని తాము భారతదేశం, ప్రాంతీయ శక్తులకు విజ్ఞప్తి చేస్తున్నామని కోరింది.. పాకిస్తాన్‌ను ఉగ్రవాద దేశంగా అభివర్ణించిన , పాకిస్తాన్ నిఘా సంస్థ ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రంగా పనిచేస్తుందని పేర్కొంది.ఎలాంటి బాహ్య మద్దతు లేకుండా, బలూచిస్తాన్ గడ్డపై పాకిస్తాన్ లాంటి అణ్వాయుధ శక్తిని అనేక రంగాల్లో ఓడించామని బలూచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. పాకిస్తాన్‌ను దాని మూలాల నుండి నిర్మూలించడానికి భారతదేశం తమకు రాజకీయ, దౌత్య, సైనిక మద్దతు ఇవ్వాలి. పాకిస్తాన్ ఉన్నంత కాలం ఈ ప్రాంతంలో ఉగ్రవాదం, అస్థిరత కొనసాగుతాయని బిఎల్ఎ తెలిపింది.భారతదేశం పాకిస్తాన్‌ను నాశనం చేయాలని నిర్ణయించుకుంటే, పశ్చిమ సరిహద్దు నుండి సైనిక మద్దతు అందించడానికిసిద్ధంగా ఉందని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తెలిపింది. ప్రపంచం ఈ అవకాశాన్ని గుర్తించకపోతే, బలూచ్ ప్రజలు ఈ పోరాటాన్ని స్వయంగా కొనసాగిస్తారని చెప్పింది. స్వతంత్ర బలూచిస్తాన్ మాత్రమే ఈ ప్రాంతంలో శాశ్వత శాంతి, సమతుల్యత, ఉగ్రవాదాన్ని అంతం చేయగలదని పేర్కొంది.

# ఎంపీ ఈటల రాజేందర్‌పై మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్:** మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. ఇవాళ(సోమవారం) గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఈటల రాజేందర్‌కు పదవి రాకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతుంటే ఆ ఫ్రస్టేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చూపిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

దేవాలయాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు తమ ప్రభుత్వం పడిపోతుందో ఈటల చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో తరిమేస్తే బీజేపీలోకి ఈటల రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరోపించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీఆర్ వాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

**బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట: ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పదేళ్ల బీఆర్ఎస్ పాపాలపైన మాట్లాడినందుకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ధన్యవాదాలు తెలిపారు. భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చిందని.. సామాజిక తెలంగాణ రాలేదని ఎమ్మెల్సీ కవిత మాట్లాడారని చెప్పారు. బీఆర్ఎస్ మూడు ముక్కలు, నాలుగు చెక్కలుగా మారబోతుందని ఎద్దేవా చేశారు. పదేళ్లలో కవిత పదవులు అనుభవించి వేల కోట్లు దండుకుని.. ఆ రోజు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాపాలపై కవిత ఇప్పుడు మాట్లాడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య విమర్శించారు. మాజీ మంత్రి హరీష్‌రావు, కవితలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించాలని కేటీఆర్ చూస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆరోపణలు చేశారు. పార్టీ నుంచి బయటకు పంపించే ప్రయత్నాలు జరుగుతున్నందు వల్లనే రైతుబంధు, సామాజిక తెలంగాణ విషయాలను కవిత మాట్లాడుతోందని చెప్పారు. గతంలో విజయశాంతి, ఆలే నరేంద్రలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించినట్లే కవితను కూడా బయటకు పంపుతారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల కోసం కవిత జైలుకు పోలేదని... లిక్కర్ స్కాం చేసి జైలుకు వెళ్లిందని విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులు, కేటీఆర్ చేసిన తప్పులను కవిత బయట పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీలో విలువ, గౌరవం లేకపోవడంతోనే కవిత మాట్లాడుతోందని అన్నారు. కరివేపాకులా కవితను బీఆర్ఎస్‌లో చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు అరిగోస పడినప్పుడు కవిత మాట్లాడితే బాగుండేదని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు.

# మాకో పదవి... నేతల కోసం నిరీక్షణ



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో పదవుల కోసం నాయకులు గాంధీభవన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. పార్టీ జిల్లా అధ్యక్ష, కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గం ఇంచార్జి పదవులు దక్కించుకునేందుకు ఎవరిస్థాయిలో వారు పైరవీలు ప్రారంభించారు.ఎలాగైనా అవకాశం కల్పించాలని పార్టీ అగ్రనేతలను ప్రసన్నం చేసుకునేందుకు గాంధీభవన్, మినిస్టర్ క్వార్టర్సకు పరుగులు తీస్తున్నారు. పదేళ్లపాటు ప్రతిపక్షంలో ఉండి పోరాటాలు చేసిన తమకు ఇప్పుడు తప్పకుండా అవకాశం కల్పించాలని కోరుతున్నారు. కష్టకాలంలో పార్టీలో కొనసాగిన తమకు అవకాశమిస్తే పార్టీని మరింత లోపేతం చేస్తామని ధీమాగా ఉన్నారు.అధ్యక్షుడిగా ఉన్న మనకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పదవీకాలం పూర్తయింది. కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్రావు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, హౌజ్ ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి, మెన్నేని రోహిత్ రావు, పత్తి కృష్ణారెడ్డి, వైద్యుల ఆంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అశావహుల జాబితాలో ఉన్నారు.వీరితోపాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కూడా ఈ పదవి చేపట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ ను పార్టీ క్రమశిక్షణ సంఘం ఇటీవలే సస్పెండ్ చేసింది. తరచుగా అగ్రనేతలపై విమర్శలు గుప్పిస్తున్నారన్న కారణంతో ఆయనపై వేటు వేసిన సంగతి తెలిసిందే.దీంతో ఈ పోస్టు ఖాళీ అయింది. ఈ స్థానం కోసం అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, వెలిచాల రాజేందర్ రావు, ఆకారపు భాస్కర్ రెడ్డి పోటీ పడుతున్నారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఇటీవలి గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో స్వల్ప వ్యత్యాసంతో ఓడిపోయిన నేపథ్యంలో తనకు డీసీసీ ప్రెసిడెంట్, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పదవుల్లో ఏదో ఒకటి ఇవ్వాలని పట్టుదలగా ఉన్నారు.గత ఎన్నికల సమయంలో తనకు అసెంబ్లీ టికెట్ ఇవ్వలేదని, కనీసం పార్టీ అసెంబ్లీ పార్టీ బాధ్యతలు అప్పగించాలని కోరుకున్నారు. కరీంనర్ పార్టీకి నగర అధ్యక్షుడిగా కొనసాగుతున్న కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తనకు పదవి కావాలని అధిష్టానాన్ని కోరకున్నా బాధ్యతలు అప్పగిస్తే చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. పార్టీ అధికారంలో లేని కాలంలో నగర అధ్యక్షునిగా సేవలందించిన పేరు ఆయనకు ఉంది.ఇదిలా ఉంటే పార్టీ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్రావుకు కరీంనగర్ అసెంబ్లీకి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను సిద్ధం చేసే బాధ్యతను అప్పగించినట్లు తెలిసింది. ఆయన పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఆశిస్తున్న క్రమంలో ఈ బాధ్యతలు అప్పగించడంతో ఆయనకు పదవి ఖాయమన్న ప్రచారం జరుగుతుంది.ఇటీవల గాంధీ భవన్ వద్ద ఆయన అనుచరులు పార్టీ అగ్రనేతల ఎదుట బలప్రదర్శన కూడా చేశారు. పోటీ తీవ్రంగా నెలకొన్న నేపథ్యంలో పార్టీ పదవులు ఎవరికి దక్కుతాయన్న ఆసక్తి కాంగ్రెస్ పార్టీలో నెలకొంది.

# ఆ లింక్స్‌తో జాగ్రత్త




**హైదరాబాద్ :** భారత్ పాక్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గినా భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలంటున్నారు హైదరాబాద్ పోలీసులు. ముఖ్యంగా సైబర్ వార్ విషయంలో ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. భారత పౌరులను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో పాక్ సైబర్ దాడులు చేస్తోందని నగర పోలీసులు తెలిపారు. కాబట్టి ప్రజలు, మరీ ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.పాక్ ఈ సైబర్ యుద్ధానికి మాల్వేర్‌లో 'డాన్స్ ఆఫ్ ది హిల్లరీ' అనే వైరస్‌ను వినియోగిస్తోంది. ఈ వైరస్‌ను వీడియో ఫైల్స్ లేదా డాక్యుమెంట్ రూపంలో పంపిస్తోంది. ఒకసారి ఇది యాక్టివేట్ అయితే మన మొబైల్స్, కంప్యూటర్స్ శత్రువుల ఆధీనంలోకి వెళ్లినట్టేనని హైదరాబాద్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రజల వ్యక్తిగత సమాచారంతో పాటు బ్యాంకింగ్ డేటాను చోరీ చేయడమే లక్ష్యంగా పాక్ ఈ సైబర్ అటాక్స్‌ను ప్లాన్ చేస్తోందని పోలీసులు అధికారులు చెబుతున్నారు. మాల్వేర్ అటాక్స్ ముప్పు ఉంటడంతో నగర పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. అనుమానాస్పద ఫైల్స్, లింక్స్, అటాచ్‌మెంట్స్ ఓపెన్ చేయొద్దని సూచించారు. మరీ ముఖ్యంగా .జీజూౕ, .వలీవ ఫైల్స్ ఓపెన్ చేయోద్దని చెబుతున్నారు. టెలిగ్రామ్, వాట్సాప్‌లో తెలియని నెంబర్స్ నుంచి లింక్స్ వస్తూ ఉంటాయి. అలాంటి వాటిని పట్టించుకోవద్దని సూచించారు. ఉద్రిక్తతల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు మరిన్ని సూచనలు చేస్తున్నారు. తెలియని వ్యక్తులే కాదు.. తెలిసిన వ్యక్తుల నుంచి వచ్చే ఫార్వాడెడ్ లింక్స్ ఓపెన్ చేయొద్దు, వాటిని మళ్లీ ఫార్వాడ్ చేయొద్దని సూచించారు. మెసేజింగ్ యాప్‌ల ద్వారా వచ్చిన ంఖఐ ఫైల్‌లను ఇన్‌స్టాల్ చేస్తే ప్రమాదం కొని తెచ్చుకున్నట్టేనని హెచ్చరించారు. అత్యవసరం అనుకుంటే ఉనీనీణశ్రీవ ఖశ్రీజీఎ ాబినీతీవ లేదా అధికారిక యాప్ స్టోర్‌ల నుంచి మాత్రమే ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. ాఖులు కూడా ఎవరికీ షేర్ చేయొద్దని చెబుతున్నారు సైబర్ క్రైమ్ అధికారులు. ఇక వాట్సాప్ లో వచ్చే ఫోటోలు, వీడియోలు ఆటోమేటిక్‌గా డౌన్ లోడ్ అయ్యే సెట్టింగ్స్ ఆఫ్‌లో ఉంచుకోవాలని చెబుతున్నారు పోలీసులు. అనుమానాస్పదమైన లింక్స్, అటాచ్ మెంట్స్ వస్తే ఇఎవతీఇతీతివ.ఐనీల.తిని లో తెలియజేయాలని వినియోగదారులను హైదరాబాద్ పోలీసులు అలర్ట్ చేశారు.

## హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసడర్లుగా మారండి..

-మొదటిపేజీ తరువాయి

రూపొందించడం గర్వకారణమన్నారు.

**నెంబర్ 1 రాష్ట్రంగా...**

హైదరాబాద్ మహానగరం సాఫ్ట్‌వేర్ రంగంలో, లైఫ్ సైన్సెస్ రంగంలో ఇంకా అనేక రంగాల్లో జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)కు హబ్‌గా మారిందని, అలాగే %ూ×%-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు కేంద్రంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, %ఎజూ% టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే. పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు.

## ఈడీ తరహాలో హైడ్రా

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'పేద, బలహీన వర్గాల పట్ల మానవత్వం, దయతో వ్యవహరించాలి. అదే సమయంలో నీటి వనరులు, ప్రభుత్వ భూములపై అనధికారిక ఆక్రమణలను తొలగించాలి. పేదలకు సంబంధించిన కేసులను ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి' అని సీఎం సూచించారుహైడ్రా సిబ్బంది వినియోగం కోసం కొత్త వాహనాలను కూడా ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటిలో డీసీఎంలు, స్కార్పియో కార్లు, బైక్‌లు ఉన్నాయి. హైడ్రా కేవలం కూల్చివేతల సంస్థ కాదని, చట్టవిరుద్ధమైన ఆక్రమణల వల్ల నాలాలు మూసుకుపోవడం, స్వల్ప వర్షాలకే వరదలు రావడం వంటి సమస్యలను నివారించడానికి, ప్రజల ఆస్తులను రక్షించడానికి ఏర్పాటు చేసినట్టు ముఖ్యమంత్రి వివరించారుహైదరాబాద్ నగరంలో వరదలు, అగ్ని ప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో ప్రజలు, ఆస్తులను రక్షించడానికి హైడ్రా త్వరగా స్పందిస్తుందని అధికారులు చెబుతున్నారు. ఎన్డీఆర్ఎఫ్, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఎస్డీఎంఏ) వంటి ఇతర ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటుంది. భవిష్యత్తులో సంభవించే విపత్తులను అంచనా వేయడానికి రిస్క్ అసెస్‌మెంట్ డేటాబేస్‌ను కూడా హైడ్రా నిర్వహిస్తుంది.నీటి నిలుపుదల, రోడ్లు దెబ్బతినడం, ఇతర విపత్తుల సమయంలోనూ హైడ్రా యాక్టివ్‌గా ఉంటుంది. ఆయా సమయాల్లో ట్రాఫిక్‌ను నియంత్రించడానికి.. ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటుంది. తద్వారా ట్రాఫిక్ జామ్‌లను తగ్గించి, రాకపోకలకు అంతరాయం లేకుండా చూస్తుంది. హైడ్రా కేవలం కూల్చివేతలకే పరిమితం అని చాలామంది ప్రచారం చేస్తున్నారని.. కానీ హైడ్రా అనేక విధులు నిర్వర్తిస్తోందని అధికారులు వివరిస్తున్నారు.

## నాగార్జున సాగర్‌లో మిస్ వరల్డ్ భామల సందడి

-మొదటిపేజీ తరువాయి

కాగా, రేపు(మంగళవారం) సాయంత్రం పోటీదారులు చార్మినార్ నుంచి లాడ్‌బజార్ వరకు నడుస్తూ పరిసరాలను వీక్షిస్తారు. షాపింగ్ చేస్తారు. చార్మినార్ చరిత్రను తెలుసుకుంటారు. అనంతరం చౌమొహల్లా ప్యాలెస్‌లో జరిగే స్వాగత విందులో పాల్గొంటారు. ఈ సందర్భంగా సంప్రదాయ వాద్యకచేరీ కొనసాగుతుంది. విందులో తెలంగాణకు సంబంధించి హైదరాబాద్ ధమ్ కీ బిర్యానీ, ఖుర్బానీ కా మీఠా, బగారా బైంగన్, పత్తర్ కీ ఘోష్, పనీర్ టిక్కా, పులావ్, దహీ వడ, పానీపురి, బాదుషా, గులాబ్ జామూన్ లాంటి వంటకాలు రుచి చూపించనున్నారు. ధమ్ కీ బిర్యానీ ఎక్కువ మసాలా ఘాటు లేకుండా తయారు చేయాలని ఆదేశించారు. ఇక యూరప్, ఆఫ్రికా, ఆమెరికా, కరేబియన్, ఆసియా ఓషియానా ప్రాంతాల సుందరీమణులు సైతం ఉన్నందున వారి స్థానిక వంటకాలను కూడా అందుబాటులో ఉంచుతున్నారు. పోటీల్లో పాల్గొనే సుందరీమణుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నగరంలోని నాలుగు ఫైవ్ స్టార్ హోటళ్లనుంచి మెనూ తెప్పించి పరిశీలించి, ఒక హోటల్‌కు ఆర్డర్ ఇచ్చారు. ఆసియా వంటకాలలో సుషీ (జపాన్), డిమ్‌సమ్ (చైనా), థాయ్ గ్రీన్ కర్రీ (థాయ్‌లాండ్) వంటివి, యూరోపియన్ వంటకాలైన ఇటాలియన్ పాస్తా, ఫ్రెంచ్ రాటటౌలీ, స్పానిష్ పాయెల్లా, అమెరికా ఖండానికి సంబంధించిన మెక్సికన్ టాకోస్, బ్రెజిలియన్ ఫెయిజోడా, అమెరికన్ బార్బెక్యూ రిబ్స్ లాంటివి, ఆఫ్రికాకు చెందిన ఇథియోపియన్ డోరో వాట్, మొరాకన్ టాగిన్, హమ్మస్‌తో పాటు మెడిటరేనియన్ ఫలాఫెల్, క్వినోవా సలాడ్ లాంటి వాటిని వడ్డించే వీలుందని సమాచారం. మెనూను మిస్ వరల్డ్ లిమిటెడ్ ప్రతినిధులకు చూపి వారు అనుమతించినవే సిద్ధం చేస్తారని తెలుస్తోంది. మే 26న హైటెక్స్‌లో జరిగే గలా డిన్నర్ సందర్భంగా తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ కూడా ఉంటుందని చెబుతున్నారు.

## బలం...బలగం... రంగనాధే...




**హైదరాబాద్ :** హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీకి బలం, బలగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెచ్చి పెట్టారు. హైడ్రాకు ఇప్పటికే చట్టబద్ధత కల్పించిన రేవంత్ రెడ్డి దానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించారు. ప్రత్యేక పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయడమే కాకుండా సిబ్బందితో పాటు అన్ని రకాల వాహనాలను సమకూర్చారు. దీన్ని బట్టి హైడ్రాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంత ప్రయారిటీ ఇస్తున్నారన్నది అర్థం చేసుకోవచ్చు. హైడ్రా కూల్చివేస్తుందని గగ్గోలు పెడుతున్న వారంతా ఆక్రమించుకున్న వారే. నాలాలు, చెరువులను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టడంతో హైదరాబాద్ నగరానికి మంచి భవిష్యత్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాకు శ్రీకారం చుట్టారు.ఇందులో ధనికులు, పేదలు అన్నది తేడా లేకుండా హైడ్రాకూల్చివేతలను ప్రారంభించింది. ప్రారంభంలో హైడ్రా మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఎన్నో విమర్శలు వచ్చాయి. విపక్షాలు మాత్రమే కాదు. స్వపక్షం నుంచి కూడా హైడ్రా ఏర్పాటు తో పాలకవర్గం ఘాటైన విమర్శలు ఎదుర్కొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే హైడ్రాను వ్యతిరేకించారు. ఇక ఎటూ ప్రతిపక్షాలు కూడా సహజంగా హైడ్రా కేవలం పేదల ఇళ్లను కూల్చివేయడానికే ఏర్పాటు చేసిందంటూ విమర్శలకు దిగింది. అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా దానికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇటీవల హైడ్రా పోలీస్ స్టేషన్ ను స్వయంగా ప్రారంభించి తనపై వచ్చే విమర్శలకు ఆయన చెక్ పెట్టే ప్రయత్నం చేశారు. హైడ్రాకు తాను అండగా ఉన్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ గట్టిగా సిగ్నల్స్ పంపగలిగారు.హైదరాబాద్ మరో బెంగళూరు, చెన్నై, ముంబయి నగరాలతో పోటీ పడకుండా ఉండాలంటే.. మనం కొన్ని కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. నిజమే బెంగళూరు, చెన్నై, ముంబయి వంటి నగరాలు చిన్నపాటి వర్షం కురిస్తే చాలు మునిగిపోయే పరిస్థితులు ఉన్నాయి. ఇకవేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడుతుంది. అలాగే హైదరాబాద్ లో 960 చెరువులు ఉండగా, ఇందులో 461 చెరువుల్లో ఆక్రమణలు చోటు చేసుకోవడంతో ముందు వాటిని తొలగించే ప్రయత్నం హైడ్రా చేస్తుంది. మరొక వైపు ఆక్రమించిన ప్రభుత్వ భూములను తిరిగి సర్కార్ పరం చేయగలిగింది. దీనివల్ల ప్రభుత్వానికి లాభం చేకూర్చడమే కాకుండా హైదరాబాద్ నగర భవిష్యత్ కు కూడా హైడ్రా ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక హైడ్రా జూలు విదిలిస్తుందని, వరసగా ఆక్రమణలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేస్తుందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

# సంపాదకీయం

## మిత్రులు ఎవరు... శత్రువులు ఎవరు

భారత్ పాకిస్థాన్ మధ్య జరిగిన పరిమిత యుద్ధం, ఆపరేషన్ సింధూర్, భారత్‌కు అనేక రాజకీయ, దౌత్యపరమైన సత్యాలను వెల్లడించింది. ఈ యుద్ధం భారత్‌కు తన సన్నిహిత మిత్రులు, దాగి ఉన్న శత్రువుల గురించి స్పష్టమైన అవగాహనను అందించింది. ముఖ్యంగా, భారత్ గతంలో ఆర్థిక, రాజకీయ సహాయం అందించిన టర్కీ, ఈ సంక్షోభంలో పాకిస్థాన్ వైపు చేరడం భారత్‌కు ఒక పెద్ద ఆఘాతంగా పరిగణించబడింది. అదే విధంగా, అజర్‌బైజాన్ కూడా పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడం గమనార్హం. ఇది భారత పర్యాటకుల నుంచి గణనీయమైన ఆదాయాన్ని ఆర్జిస్తున్న దేశం. ఈ రెండు దేశాలు భారత ఆర్థిక సహాయాన్ని పొందుతూ పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడం భారత దౌత్య విధానాలను పునర్విమర్శించేలా చేసింది. ఈ పరిమిత యుద్ధంలో చైనా పాకిస్థాన్‌కు మద్దతుగా నిలిచినప్పటికీ, దాని వైఖరి భారత్‌కు కొంత ఊరటనిచ్చింది. చైనా పాకిస్థాన్‌కు సరఫరా చేసిన ఆయుధాలు తక్కువ నాణ్యత (ః?గ్రేడ్) కలిగినవిగా ఉన్నాయని తెలిసింది. చైనా వద్ద అత్యాధునిక ఆయుధాలు ఉన్నప్పటికీ, వాటిని పాకిస్థాన్‌కు అందించకపోవడం వెనుక ఒక వ్యూహాత్మక ఆలోచన ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. పాకిస్థాన్‌పై చైనాకు పూర్తి నమ్మకం లేకపోవడం, అలాగే అమెరికాతో పాకిస్థాన్ సంబంధాలను దృష్టిలో ఉంచుకుని, తన అత్యాధునిక సాంకేతికత బయటపడకుండా జాగ్రత్తపడిందని అంచనా. ఈ విషయం భారత్‌కు చైనా యొక్క నిజమైన ఉద్దేశాలను అర్థం చేసుకోవడానికి సహాయపడింది, దీని ఫలితంగా పాకిస్థాన్ యొక్క సైనిక సామర్థ్యం భారత్‌కు పెద్ద ముప్పుగా మారలేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌కు అనుకూలంగా ఉంటారని భావించినప్పటికీ, ఈ యుద్ధంలో అమెరికా నిష్పక్షపాత వైఖరి భారత్‌కు కీలకమైన పాఠంగా నిలిచింది. ట్రంప్ పాకిస్థాన్‌కు అందించే ఆర్థిక సహాయంలో కోతలు విధించినప్పటికీ, యుద్ధ సమయంలో రెండు దేశాల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి సిద్ధపడ్డారు. ఈ వైఖరి భారత్‌కు అమెరికా దౌత్యపరమైన విధానాలను స్పష్టంగా అర్థం చేసుకునే అవకాశాన్ని ఇచ్చింది. ముఖ్యంగా కీలక సమయాల్లో అమెరికా తన స్వప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నడుచుకుంటుందని తెలిసింది. గతంలో జో బైడెన్ అధ్యక్షత్వంలో పాకిస్థాన్‌కు మరింత మొగ్గు చూపిన నేపథ్యంలో, ట్రంప్ ఈ వైఖరి భారత్‌కు ఊరటనిచ్చినప్పటికీ, అమెరికాపై అతిగా ఆధారపడకూడదనే సందేశాన్ని కూడా ఇచ్చింది. ఇక ఈ యుద్ధంపై జీ7 దేశాలు భారత్‌తో సన్నిహిత సంబంధాలను కలిగి ఉన్నప్పటికీ, ఈ యుద్ధంలో శాంతి స్థాపనకు పిలుపునివ్వడంతోపాటు నిష్పక్షపాతంగా వ్యవహరించాయి. ఇది భారత్‌కు అంతర్జాతీయ రాజకీయాల్లో సమతుల్యతను అర్థం చేసుకునే అవకాశాన్ని ఇచ్చింది. అయితే, ఒక సానుకూల అంశం ఏమిటంటే, ఏ ప్రముఖ ముస్లిం దేశం కూడా పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు ఇవ్వలేదు. గత దశాబ్దంగా ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన విదేశీ యాత్రలు. దౌత్యపరమైన విధానాలు ఈ విషయంలో కీలక పాత్ర పోషించాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలతో భారత్ బలమైన సంబంధాలు ఈ సంక్షోభంలో పాకిస్థాన్‌ను ఒంటరిగా నిలబెట్టడంలో సహాయపడ్డాయి. ఈ పరిమిత యుద్ధం ద్వారా పాకిస్థాన్ సైనిక సామర్థ్యం, రాజకీయ వ్యూహాల గురించి ప్రపంచానికి స్పష్టమైన చిత్రం అందింది. 'సరుకు తక్కువ, చప్పుడు ఎక్కువ' అనే సామెత పాకిస్థాన్‌కు సరిగ్గా సరిపోతుందని ఈ యుద్ధం నిరూపించింది. యుద్ధ సమయంలో పాకిస్థాన్ ప్రచార యంత్రాంగం అతిశయోక్తి కథనాలను వ్యాప్తి చేసినప్పటికీ, దాని సైనిక చర్యలు భారత్‌కు తీవ్రమైన నష్టం కలిగించలేకపోయాయి. ఈ యుద్ధం పాకిస్థాన్ ఆర్థిక బలహీనతలను, సైనిక పరిమితులను, అంతర్జాతీయ ఒంటరితనాన్ని బహిర్గతం చేసింది. ఈ పరిణామాలు భారత్‌కు భవిష్యత్తులో పాకిస్థాన్‌తో వ్యవహరించే విషయంలో మరింత దృఢమైన వైఖరిని అవలంబించే అవకాశాన్ని ఇచ్చాయి యుద్ధం భారత్‌కు అనేక పాఠాలను నేర్పించింది. ముఖ్యంగా, దౌత్యపరమైన సంబంధాలను మరింత బలోపేతం చేయడం, రక్షణ సామర్థ్యాలను మెరుగుపరచడం, అంతర్జాతీయ సమాజంలో తన ప్రభావాన్ని పెంచడం అవసరమని స్పష్టమైంది. భవిష్యత్తులో పాకిస్థాన్ ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహించినా లేదా సరిహద్దు ఉద్రిక్తతలను సృష్టించినా, భారత్ దృఢమైన సైనిక, దౌత్యపరమైన చర్యలతో స్పందించేందుకు సిద్ధంగా ఉంది. ఈ యుద్ధం భారత్‌కు తన శక్తిని ప్రదర్శించే అవకాశాన్ని ఇచ్చింది, అదే సమయంలో అంతర్జాతీయ రాజకీయాల్లో సమతుల్యతను నేర్చుకునే అవకాశాన్ని కూడా అందించింది.

# పిల్లలు పుస్తకాలు ఎందుకు చదవాలి?



పాఠాలు చదవడానికే సమయం చాలడం లేదు. ఇతర పుస్తకాలు చదవడానికి సమయం ఎక్కడ ఉంది? పిల్లలు చదివేది కథల పుస్తకాలే కదా! కథల్లో ఏముంది కాలక్షేమం చేయడానికి తప్ప. ఇది చాలామంది తల్లిదండ్రుల, టీచర్ల అభిప్రాయం. ఈ అభిప్రాయమే పిల్లల భవిష్యత్తును దేశాభివృద్ధిని దెబ్బతీస్తున్నది. ఎందులోనూ నైపుణ్యంలేని వ్యక్తుల్ని తయారు చేసి ఈ విద్యా వ్యవస్థ మానవ వనరుల్ని వృథా చేస్తున్నది. ఈ విషయాల గురించి లోతుగా పరిశీలిద్దాం. అక్షరాలు వచ్చిన వాళ్లంతా విద్యావంతులు కాదు. విశాల ప్రపంచాన్ని మానవ సమాజాన్ని ఎవరు అర్థం చేసుకుంటారో వాళ్లే నిజమైన విద్యావంతులు. అలాంటి విశాల ప్రపంచం పుస్తకాలు చదవడం ద్వారా మాత్రమే అర్థమవుతుంది. వేల సంవత్సరాలుగా మనుషులు సంపాదించిన జ్ఞాన సంపద పుస్తకాలలో నిక్షిప్తమై ఉంది. ఆ సంపద ఎవరికి వారు స్వయంగా తవ్వి తీసుకోవాలి. ఎవరూ సహాయం చేసేవారు ఉండరు. మరి పాఠ్యపుస్తకాలలో ఉన్నది ఏమిటి? అది చాలదా? పాఠ్య పుస్తకాలలో ఉన్నది సముద్రంలో నీటి బొట్టంత. బడిలో చదువు టీచర్ పిల్లల చేయి పట్టుకొని నడక నేర్పడం లాంటిది. ఎల్లకాలం వెంట ఉండి చేయి పట్టుకుని నడిపించేవారు ఉండరు. తనకు తాను నడవగలగాలి, పరుగెత్తాలి. పాఠ్యపుస్తకాలు చదివి పరీక్షలు రాయడం ఊపిరి బిగబట్టి 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొనడం లాంటిది. ఇది చాలదు. జీవిత కాలం ప్రశాంతంగా పరుగు తీయాలి. వివిధ రకాల పుస్తకాలు ఇందుకోసం చదవాలి. తెలివిగల తల్లిదండ్రులు తమ బిడ్డలకు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు చదవమని ప్రోత్సహిస్తారు. రకరకాల పుస్తకాలు తెచ్చి పిల్లలకు ఇస్తారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారు. అజ్ఞానులు పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర పుస్తకాలు చదవకుండా కాపలా కాస్తారు. తమ బిడ్డల భవిష్యత్తుకు అడ్డుకట్టలు వేస్తారు. పసితనం నుండి ఇతర పుస్తకాలు చదివే పిల్లలతో పాఠ్యపుస్తకాలకే పరిమితమైన పిల్లలు ఎన్నడూ పోటీ పడలేరు. ఎంత ఎక్కువగా పుస్తకాలు చదివితే అంత బాగా రాయడం నేర్చుకుంటారు. కింది తరగతుల్లో తప్పులు లేకుండా రాయడానికి ఇంపోజిషన్లు చూసి రాతలు ఇచ్చి పిల్లల్ని వేధిస్తుంటారు. తప్పుల్లేకుండా రాయాలంటే రకరకాల పుస్తకాలు ఎక్కువగా చదవాలి. మాట్లాడే భాషకు రాసే భాషకు తేడా ఉంటుంది. ఈ తేడాను పుస్తకాలు ఎక్కువగా చదవడం ద్వారా మాత్రమే తెలుసుకుంటారు. రాసే భాష కూడా సులభంగా నేర్చుకుంటారు. తన అభిప్రాయాల్ని స్పష్టంగా తెలియజేస్తారు. ఎందుకంటే చదవడం ద్వారా వాక్య నిర్మాణంతో పాటు రకరకాల శైలులు తెలుసుకొని ఉంటారు. లేకపోతే రాయడానికి ఇబ్బంది పడతారు.

పిల్లలకు ఇష్టమైనవి ఎలాంటి పుస్తకాలయినా చదవచ్చు. అయితే మొదటి దశలో ప్రతి ఒక్కరూ కథల పుస్తకాలు ఇష్టపడతారు. కథల పుస్తకాల్లో ఏముంది? అని చాలామంది ప్రశ్నిస్తారు. కథల పుస్తకాల్లో మొత్తం మానవ సమాజం అంతా ఉంది. మనిషి సంఘజీవి. తమ ఇరుగు పొరుగు వారితో కలిసి జీవిస్తూ వారి విషయాలు తెలుసుకుంటూ తనతో పోల్చుకుంటూ మంచి చెడులు అర్థంచేసుకుంటారు. ఇది మానవ సహజం. అందుకే కథలంటే పిల్లలు ఇష్టపడతారు. రకరకాల మనుషుల స్వభావాలు, మంచి చెడులు, సమస్తము తెలుసుకుంటారు. కథల ద్వారా కాకపోతే ఇవన్నీ ఎలా తెలుస్తాయి? ఇలా కథల పుస్తకాల మీద ఇష్టం పెరిగి పెద్దవారయ్యే కొద్దీ ఇతర పుస్తకాల మీదికి మనసు మరలుతుంది. చరిత్ర, 'భూగోళం', ఇతర శాస్త్ర గ్రంథాలు చదవడం క్రమంగా అలవాటు అవుతుంది. తమకిష్టమైన సబ్జెక్టు ఏదో దానికి సంబంధించిన పుస్తకాలు మరింత లోతుగా చదువుతారు. ఇలా చదవడం వలన ఏదో ఒక దాంట్లో ప్రవేశం జరిగి నైపుణ్యం సంపాదిస్తారు. తాము చేసే వృత్తిని మరింత నాణ్యంగా చేయడానికి, కొత్త విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. ఏ దేశం అభివృద్ధి కావాలన్నా ఇతర దేశాలతో పోటీ పడాలన్నా సైన్సు అవసరాన్ని గుర్తిస్తారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సైన్స్‌ను ఆలంబనంగా చేసుకుని తన జీవిత ప్రయాణం సాగిస్తారు. నిజమైన దేశభక్తులుగా ఎదుగుతారు. పుస్తకాలు చదివే అలవాటున్న వ్యక్తులు ఒత్తిడి నుండి ఒంటరితనం నుండి బయటపడతారు. పుస్తకం స్నేహితుడి లాంటిది. ఒక తోడు. మనకు మంచీ చెడుల గురించి చెబుతుంది. గతించిన వారంతా పుస్తకాల ద్వారా మనతో మాట్లాడుతూనే ఉంటారు. మానవీయతతో మంచి మనుషులుగా ఎదగాలంటే ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవాలి. పసితనం నుండి పుస్తకాలు చదవడం అలవాటు చేయాలి. ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల కోసం వారి సొంత లైబ్రరీ ఏర్పాటు చేసుకొనేలా సహాయపడాలి. భారతీయ సమాజం శాస్త్రీయ సమాజంగా ఎదగాలి.

# అరుదైన గొప్ప సినిమా 'ఫూలే'



'ఫూలే' అరుదైన గొప్ప చిత్రం. సెన్సార్ వారు మోకాలడ్డినా, పరిమిత థియేటర్లు లభించినా ఆ సినిమా విజయయాత్రను అడ్డుకోవడం అసాధ్యం. చరిత్రను కలుషితం చేసే, వక్రీకరించే సినిమాల పరం పర సాగుతున్న దశలో 'ఫూలే' గొప్ప ఉపశమనం. కాచిగూడ చౌరస్తాలోని ఐనాక్స్‌లో సినిమా చూసినప్పుడు నాకు ఒక సంతోషదాయక అనుభవం ఎదురైంది. సినిమా ముగిసి దర్శకుడు అనంత్ మహాదేవన్ పేరు తెరపై కనబడగానే ప్రేక్షకులు చప్పట్లు చరిచారు. హీరో ప్రవేశానికి, అతని స్టంట్లకు చప్పట్లు కొట్టొచ్చు. కాని సినిమాను ఆసాంతం నిశ్శబ్దంగా చూసిన ప్రేక్షకులు ముగింపులో చప్పట్లు చరచడం చాలా అరుదు. అలాంటి అరుదైన స్పందనకు కారణం ఫూలే దంపతుల పోరాటం. ఆ పోరాటాన్ని చక్కగా తెరకెక్కించింది, అనంత్ మహదేవన్, ఆయన టీమ్. 'మహాత్మా ఫూలే' పేర 1954లో మరాఠీలో ఒక బ్లాక్ అండ్ వైట్ చిత్రం విడుదలైంది. దాన్ని హిందీలోకి కూడా డబ్ చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేదర్కర్ చేసిన రచన ఆధారంగా, ప్రహ్లాద్ కేశవ్ ఆత్రే దర్శకత్వంలో ఆ చిత్రాన్ని నిర్మించారు. 1955లో ఆ మరాఠీ చిత్రానికి రెండవ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో రజత పథకం లభించింది. తెలుగులో ఇప్పటిదాకా ఫూలేపై ఒక చిత్రం కూడా రాలేదు. చిత్రాల మాట అలా ఉంచి, ఫూలే రచనలు కూడా వందేళ్లు దాటాకే తెలుగు పాఠకులకు అందుబాటు లోకి వచ్చాయి. మరాఠీ సినిమా 'మహాత్మా ఫూలే కు' నేటి 'ఫూలే' చిత్రానికి ఒక తేడా కన్పిస్తుంది. సినిమా పేరుతోనే ఆ తేడా స్ఫురిస్తుంది. మరాఠీ చిత్రంలో జోతిరావుది ప్రధానపాత్ర. నేటి 'ఫూలే' చిత్రంలో దంపతులిద్దరిదీ సమాన భాగస్వామ్యం. నిజానికి సావిత్రిబాయికి రవ్వంత ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. అనంత్ మహదేవన్ స్త్రీ విద్య పట్ల ఫూలే దంపతుల దృఢనిశ్చయాన్ని, తెగువను చక్కగా చూపారు. జోతిరావు ఫూలే 1890లో మరణించారు. దానికి ముందే పక్షవాతం వల్ల ఆయన కుడికాలు, కుడిచేయి చచ్చుబడ్డాయి. ఆదశ నుండి తాను చనిపోయే దాక సావిత్రి బాయి సత్యశోధక్ సమాజ్ బాధ్యతలను చేపట్టారు. 1887లో సావిత్రిబాయి చనిపోయారు. ఆమె కవయిత్రి కూడా. భర్త ఆశయాలను ఆమె పాటలుగా రాయడమే గాదు. కళాకారుల బృందాలను నియమించి మహారాష్ట్ర అంతటా పాడించారు. 19వ శతాబ్ధంలో మహిళలు ఇంటి నుండి బయటికి అడుగుపెట్టడమే పాపంగా భావించే వారు ఆ రోజుల్లో సావిత్రిబాయి, ఆమె స్నేహితురాలు ఫాతిమా చూపిన ధైర్యం అసమానం. మహిళల అణిచివేత హిందువుల్లోనే కాదు ముస్లింల్లో కూడా ఉందని, మతపెద్దలు ఆచరణలో ఖురాన్ బోధనలను వక్రీకరిస్తున్నారని చూపెట్టడంలో దర్శకు డు మెలుకువ చూపాడు. ఫూలే స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామి కాలేదన్న విమర్శకు కూడా దర్శకుడు తగిన విధంగా సమాధానం ఇచ్చాడు. విద్య విషయంలో సైతం బ్రిటిష్ పాలకుల చిత్తశుద్ధిపై ఫూలేకు పెద్ద నమ్మకం లేవు. వారు భారతదేశాన్ని దోచుకోవడానికి వచ్చారని సినిమాలో చాలాసార్లు ఫూలే చేత చెప్పించారు. అయితే తన మొదటి పుస్తకం గులాంగిరి రాసేనాటికి సామ్రాజ్యవాదుల ఎత్తుగడల పట్ల ఆయనకు అంత స్పష్టమైన అవగాహన ఉన్నట్లు అనిపించదు. విద్యారంగంలో చేపట్టాల్సిన మార్పుల పై హంటర్ కమిషన్‌కు తాను సమర్పించిన నివేదికను బ్రిటిష్ ప్రభుత్వం పట్టించుకోదు. ఆ సందర్భంగా ఫూలే బ్రిటిష్ పాలకులపై విమర్శలు కురిపిస్తాడు. వందేళ్లుగా నెలకొన్న బ్రిటిష్ దాస్యం కంటే ఎన్నో వందల ఏళ్ల ముందు నుండి నెలకొన్న శూద్రుల దాస్యంపై తాను పోరాడుతున్నాని ఫూలే చెప్తారు. ఫూలేను నాస్తికుడని చెప్పలేము. అదే మాట సావిత్రిబాయి చేత చెప్పిస్తాడు దర్శకుడు. "గులాంగిరి" ముగింపులో ఫూలే ఈ ప్రశ్నను తానే లేవనెత్తుతారు. సర్వశక్తిమంతుడు, దయామయుడైన భగవంతుడు ఎందుకు ఇంత అసమానతలతో కూడిన ప్రపంచాన్ని సృష్టించాడన్న ప్రశ్నకు, తాను ఇప్పుడు జవాబు చెప్పలేనంటూ ఫూలే పుస్తకం ముగించారు. అయితే దేవుడికి భక్తుడికి మధ్య బ్రాహ్మణుడు ఎందుకు? అన్న ప్రశ్న మాత్రం లేవనెత్తారు.

ఫూలే ఆంగ్లేయుల ఏజెంట్ అని, శూద్రులకు ఆంగ్లభాష నేర్పించి సంస్కృతానికి ప్రమాదం తెచ్చి పెడుతున్నారని బ్రాహ్మణులు వాపోతారు ఒక సన్నివేశంలో సావిత్రిబాయి ఎవరైనా డాక్టర్, ఇంజనీర్ కావాలంటే సంస్కృత భాషతో సాధ్యమౌతుందా అని ప్రశ్నిస్తుంది. జోతిబా సంస్కృత భాషను పరాయిభాషగా భావించాడు. సాధారణ జనం మాట్లాడుకునే భాషలోను అదే పద్ధతిలోనే రాయాలనీ చెప్పారు. తన పేరును రాసినప్పుడు 'జో' కు 'య' ఒత్తును తొలగించారు. సాధారణ ప్రజలు 'జో' కు 'య' ఒత్తు జోడించి పలుక లేరు. వారు జోతి అనే పిలుస్తారు. కనుక తన పేరు నుండి 'య' ఒత్తును తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఇంగ్లీషులో సింపుల్ గా 'జెఓటిఐ' అని రాసుకున్నారు. అలా చూస్తే తెలుగులో వ్యవహారిక భాషా ఉద్యమానికి ఆద్యుడు గిడుగు రామ్మూర్తి, కాగా మరాఠీలో ఆ పని ఆయనకంటే ముందే ఫూలే చేపట్టారు. పురోహితుడు లేకుండా జరిగే పెళ్లిపై బ్రాహ్మణులు భౌతిక దాడి చేస్తారు. కోర్టుకెక్కుతారు. హిందూ ధర్మ శాస్త్రాలకు భిన్నంగా జరిగే పెళ్లి పెళ్లే కాదని వాదిస్తారు. చివరికి అలాంటి పెళ్లిళ్ల వల్ల తమకు చేరాల్సిన డబ్బు చేరడం లేదని, సాంప్రదాయం ప్రకారం ఆ డబ్బునయినా ఇప్పించమని న్యాయస్థానాన్ని అడుగుతారు. ఫూలే జోక్యం చేసుకొని పిటీషన్‌దారు న్యాయవాదిని "మీరు రోజూ గడ్డం చేసుకుంటారు. గడ్డం మీరే చేసు కున్నారు సరే, ఆ డబ్బు సాంప్రదాయం ప్రకారం క్షురకులకు ఇస్తున్నారా?" అని ప్రశ్నిస్తారు. ఆ ప్రశ్న విన్న న్యాయమూర్తి కేసు కొట్టేస్తాడు. బ్రాహ్మణుల తరపు వాదనలు అపహాస్యంగా ఉన్నాయని వ్యాఖ్యానిస్తారు. రాజ్యాంగం ప్రకారం షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చిన వారిని ఇప్పుడు దళితులని అంటున్నారు. ఫూలే తన రచనల్లో శూద్రులు, అతిశూద్రులు అన్నారు. సినిమాలో మాత్రం సావిత్రిబాయి సోదరులందరూ దళితులే అని అన్నట్లు చెప్పారు. దళితులు అన్న పదం షెడ్యూల్డ్ కులాల వారికి స్థిరపడక ముందు ఆధునిక భారతదేశంలో దళితులు అన్న పదంపై గందరగోళం ఉండేవి. అంబేద్కర్ అనుయాయులమని చెప్పుకునేవారు తరచూ ఒక గందరగోళాన్ని ప్రదర్శిస్తుంటారు. అంబేద్కర్‌ను దళితుల నాయకుడిగా, ఫూలేను వెనుకబడిన కులాల నాయకుడిగా చూపెట్టారు. అది వాస్తవ విరుద్ధ భావన. ఫూలే సామాజిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. దళితులు, ఇతర వెనుకబడిన వర్గాలు వేర్వేరు అన్న భావన ఆయన రచనల్లో, ఉద్యమంలో కనిపించదు. సినిమాలోనూ ఆ జాగ్రత్త తీసుకున్నారు. 'గులాంగిరి'లో ఫూలే భారతీయులను రెండే తరగతులుగా ప్రతిపాదిస్తారు. ఒకటి బ్రాహ్మణులు కాగా, రెండవ వారు క్షత్రియులని అంటారు. ఆర్యులైన బ్రాహ్మణులు, బయటి నుండి వచ్చిన వారు. బ్రాహ్మణులు కాని వారంతా క్షత్రియులు దేశ మూలవాసులు అని విశ్లేషిస్తారు. శవాలను పూడ్చడం దక్కన్ సంస్కృతి. తగలబెట్టడం ఆర్యుల ఆచారమని చెప్పారు. ఈ సినిమా గురించి సాధారణ ప్రేక్షకుడికి చెప్తే నటీనటులు ఎవరు? హీరో ఎవరు? హీరోయిన్ ఎవరు? అని అడుగుతున్నారు. ఈ సినిమాలో గోవిందరావు ఫూలే పాత్రను మినహాయిస్తే పాపులర్ నటీనటులు ఎవరూ లేరు. వందల కోట్లు హీరోకు పారితోషకంగా చెల్లిస్తే ఇక సినిమాకు మిగిలేదేముంది మట్టి తప్ప. బడా కార్పొరేట్ కంపెనీలు ఈ రోజుల్లో సినిమాలు నిర్మిస్తున్నాయి, ప్రదర్శిస్తున్నాయి. ఆ సినిమాలకు ఆశించిన లాభాలు రాకపోయినా ప్రజలను నిద్రపుచ్చడంలో, మతపర భావోద్వేగాలు రెచ్చగొట్ట డంలో మాత్రం అలాంటి సినిమాలు చాపకింద నీరులాంటి పాత్ర పోషిస్తున్నాయి. కార్పొరేట్లకు అంతకంటే కావాల్సింది ఏముంది. సినిమా ముగింపులో భారతీయులు భావోద్వేగాలకు ఎంతగా లోనవుతారో జోతిబా చేత చెప్పించారు. ఈ దేశంలో కులం, మతం పేరుతో జనాన్ని రెచ్చగొట్టడం చాలా సులభం, అ పనే ఇప్పుడు జరుగుతుంది. భవిష్యత్‌లోనూ జరుగుతుంది అంటూ జోతిబా చెప్పినప్పుడు కూడా థియేటర్‌లో కాసిన్ని చప్పట్లయినా వినిపించడం శుభసూచకం, ఆశావాహం.

# మాజీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





**ఉప్పల్,మే 12 (సూర్యరేఖ)**ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్,ఉప్పల్ శాసనసభ నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు,టిటిడి బోర్డు మాజీ సభ్యుడు,సంఘ సేవకుడు దివంగత బండారి రాజిరెడ్డి చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు దయాకర్ రావు,వేముల ప్రశాంత్ రెడ్డి,ఎమ్మెల్యే కేపీ. వివేక నందగౌడ్ ముఠాగోపాల్,ఎమ్మెల్సీ దాశోజు శ్రవణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే గంద్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి,మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ,గెల్లు శ్రీనివాస్ యాదవ్,చిరుమల్ల రాకేష్ గజ్జెల నాగేష్,వాసుదేవారెడ్డి,చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# కార్వాన్ లో దేధిప్యమనంగా ఏకశిలా లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలు







**మెహిదీపట్నం,మే12 (సూర్యరేఖ)** కార్వాన్ సాహులోని ఏకశిలా లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆలయ ప్రతినిధులు పడాల అనంత కృష్ణ,శ్యామ్ లింగం,ఎన్.శ్రీకాంత్,మణికంఠ వినిత్,పి.గోపీ,పవన్,సురేందర్ పర్యవేక్షణలో లక్ష్మీనృసింహస్వామి జయంతి వేడుకలు ఆది వారం అర్ధరాత్రి వరకు ఘనంగా నిర్వ హించ డం జరిగింది.పూజారి కృష్ణ శర్మ చేతుల మీదు గా ఉదయం మూల ఏకశిలా లక్ష్మీనరసింహ స్వామికి అభిషేకం అలంకరణ ప్రత్యేక పూజలు సర్వదర్శనం గోత్ర నామాలతో అర్చనలు మధ్యాహ్నం 12 గం.లకు అఖండ హారతి,తీర్థ ప్రసాద వితరణ భజనలు,పల్లకీ సేవా,భజన కీర్తనలు ఆలపించి వేడుకలను ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యకమలకు ముఖ్య అతిధులుగా బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డి,ఆకుల గోవర్ధన్ ఇంద్రసేనరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాశం రాజేందర్ యాదవ్, తధితరులు హాగరై భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి స్వామి కృపాకు పాత్రులైనారు.రాత్రి 7.30లకు భారీగా విచేసిన భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు.

# వడివడిగా కొనసాగుతున్న న్యూశాంతినగర్ కమిటీ హాల్ నిర్మాణం





## పనులు పరిశీలించిన రజిత పరమేశ్వర్ రెడ్డి


**ఉప్పల్,మే12 (సూర్యరేఖ)** ఉప్పల్ లోని న్యూశాంతినగర్ బస్తీలో రూ.55 లక్షలతో చేపడుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వేగంగా సాగుతున్నాయి.ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి సోమవారం స్లాబ్ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ మౌనిక న్యూశాంతినగర్ కాలనీ అధ్యక్షులు గంట చెంద్రారెడ్డి లఖన్ లింగంపల్లి రామకృష్ణ తుమ్మల దేవిరెడ్డి సైదులు చారీ,వెంకటేష్ గుప్తా,కుమార స్వామి అమర్,సల్ల ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్,పరుశురాం మచ్చ గిరి,ధన లక్ష్మి భవానీ, రాణి మమతా విజయ్ కుమార్ సురేష్ ప్రశాంత్, కుశంగళ సత్తి అలుగుల అనీల్ కుమార్ జనగాం రామకృష్ణ అల్వాలా భాస్కర్ ప్రశాంత్ చంద్రశేఖర్ రెడ్డి, జిత్తు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## తేనె లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఎంపీఆర్ ప్రత్యేక పూజలు..



**ఉప్పల్,మే12 (సూర్యరేఖ)** ఉప్పల్ బీరప్పగడ్డలోని శ్రీ తేనె లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది.కళ్యాణోత్సవానికి పరమే శ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అనంతరం అన్నదానం,ఊరేగింపు,తదితర కార్యక్రమాల ను ఆలయ కమిటీ ప్రతినిధులు నిర్వహించారు. కార్యక్రమంలో చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,ఆగంరెడ్డి,అమరేశ్వరి,సుశీలమ్మ గీత సుబ్బారావు నాగరాజు టైలర్ బాలరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చిన్న కుమారుడి ఇంటి గృహప్రవేశానికి హాజరైన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



**ఉప్పల్,మే12 (సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ చిన్న కుమారుడు సతీష్ ఇంటి గృహప్రవేశం కార్యక్రమానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ హాజరయ్యారు. కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ నాయకులు ఏదుళ్ల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## దూదేకుల కులస్తులకు రాజీవ్ యువ వికాస్ పథకం కింద లోన్ ఇవ్వాలి..

**మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్ కు వినతి**



**మెహిదీపట్నం,మే 12 (సూర్యరేఖ)** దూదేకుల కులస్తులు విద్యాపారంగా ఆర్థికంగా సామాజికంగా చాల వెనుకబడి ఉన్నారని దూదేకుల కులస్తుల తెలంగాణ స్టేట్ ఆర్గనైజషన్ జాయింట్ సెక్రటరీ మొహమ్మద్ రాజమ్మద్ అన్నారు.ఈ సందర్భంగా మొహమ్మద్ రాజమ్మద్ దూదేకుల కులస్తులతో కలసి నాంపల్లిలోని తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుళ్ల కొత్వాల్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం దూదేకుల కులస్తులకు రాజీవ్ యువ వికాస్ పథకం కింద లోన్లు మంజూరు చేయాలని కోరుతు వినతి పాత్రని అందజేశారు.ఈ సందర్భంగా మొహమ్మద్ రాజమ్మద్ మాట్లాడుతూ...చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ మీకు తప్పకుండా లోన్స్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ హైదరాబాద్ అధ్యక్షులు సమద్,రజాక్ పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలి:

**సిద్దిపేట :** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

# ఉప్పల్‌లో భారీగా గంజాయి పట్టివేత

**విలువ రూ.53 లక్షలు,ముగ్గురు అరెస్టు..**

**మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై దూకుడు పెంచిన ఎక్సైజ్ శాఖ**



**ఉప్పల్,మే12(సూర్యరేఖ)** ఉప్పల్ మల్లాపూర్‌లోని హెచ్ సియల్ ప్రాంతంలోని ఓ.గోదాంలో 106 కిలోల గంజాయిని అధికారులు పట్టుకున్నారు.ఈ గంజాయి విలువ రూ.53 లక్షలుగా అధికారులు అంచనా వేశారు. గోప్యమైన సమాచారం ఆధారంగా డీటీఎఫ్ ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా దాడి చేశారు.గోదాం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా,వారు ఒడిశా రాష్ట్రం నుంచి కారులో గంజాయి తరలించారని వెల్లడించారువారి సమక్షంలో గోదాంలో తనిఖీ చేసిన అధికారులు 2 కిలోల చొప్పున 56 ప్యాకెట్లు,1 కిలోల చొప్పున 6 ప్యాకెట్లు గంజాయి స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడికి అదనపు ఎక్సైజ్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి,రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్ నేతృత్వం వహించారు. మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్,ఏఈఎస్ ముకుందరెడ్డి,ఉప్పల్ ఎస్‌హెచ్ఓ బి.ఓంకార్ డీటీఎఫ్ సీఐ భరత్ భూషన్,ఎస్సైలు నరేశ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,లు ఈ దాడిలో పాల్గొన్నారు. మల్కానిగిరి జిల్లా రాంబాబు,మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ కు చెందిన కట్ల వివేక్ రెడ్డి,మేడిపల్లికి చెందిన దగ్గుమల్లి మధు కిరణ్,తదితరులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ... మాదకద్రవ్యాల ముఠాలను సమూలంగా నిర్మూలించేందుకు ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు.అక్రమ రవాణాపై నిరంతరం దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## రామంతపూర్ నెహ్రూనగర్ అధ్యక్షులుగా ఎన్నికైన ముత్తినేని జగదీష్ కి శుభాకాంక్షలు తెలిపిన రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా





**ఉప్పల్,మే12 (సూర్యరేఖ)** రామంతపూర్ లోని నెహ్రూనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా బిజెపి సీనియర్ నేత,ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు ముత్తినేని జగదీష్ ఆదివారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా,సంక్షేమ సంఘం ట్రెజరర్ గా జాజుల సురేష్,లను రామంతాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా వారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్ల బాలకృష్ణగౌడ్,రేవు నరసింహ కురుమ,ఊర నాగేష్ గుప్తా,వెంపటి శీను పూనం బై, ఎక్క దేవి వెంకటేష్,బొడ్డుపల్లి ముత్యం మాసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,దర్శనల సుధాకర్ మహేశ్వర్ రెడ్డి, అంజయ్య పటేల్ తమ్ముళి రవి వెంపటి రామ్ రాజ్, ఉపేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రేటర్ ఇన్ఫ్రా ఎండి సయ్యద్ ఇమామ్ జన్మదిన వేడుకలు





## పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు

**హైదరాబాద్,మే12 (సూర్యరేఖ)** ప్రముఖ సంఘ సేవకుడు,మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్,గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ ఇమామ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అమీర్పేట లోని సంస్థ కార్యాలయం లో సంస్థ సభ్యులు అభిమానులు స్నేహితులు శ్రేయోభిలాషుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఇమామ్ జన్మదిన సందర్భంగా మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో పేద రోగులకు వారి కుటుంబ సభ్యులకు అల్పాహారాన్ని అందజేశారు.ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.గత వారం రోజుల క్రితం జన్మ దినోత్సవ సందర్భంగా గ్రేటర్ కుటుంబ సభ్యులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించి ఎన్టీఆర్ ట్రస్టుకు అందజేశారు.ఈ సందర్భంగా సయ్యద్ ఇమామ్ మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాలకు చేయూతనిస్తూ ఆదుకోవాలని సూచించారు.గత ఆరు సంవత్సరాలుగా జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు పండగ తమ సంస్థ ఉంటుందని ఆయన తెలిపారు.సయ్యద్ ఇమామ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో అవని ఇన్ఫ్రా డెవలపర్స్ ఎండి చంద్రమౌళి గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ డైరెక్టర్ ఎం. నర్సయ్య వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ డైరెక్టర్లు సిహెచ్. వీరారెడ్డి జావేద్ శ్రీధర్ బాబురావు,జిలాని భాష, జశ్వంత్ కుమార్ వెంకట్ కమల్ మాధవి సుధా,కే. వెంకటేశ్వర్లు సోమయ్య బిక్షపతి కెఎన్ రావు, గోపీనాథ్ తదితరులు ఉన్నారు.

## రోడ్డుపై గొర్రెపొట్టేల విన్యాసం..



**నిజాంపేట,మే12(సూర్యరేఖ)** మండల కేంద్రంలో రోడ్డుపై గొర్రె పొట్టేళ్ల విన్యాసం పలువురిని ఆకట్టుకుంది.ఈ మేరకు గొర్రెల కాపరి రోజు మాదిరిగానే మేతకు తీసుకెళుతున్న తరుణంలో రెండు పొట్టేళ్లు విన్యాసం సుమారు అర్ధ గంట సేపు కొనసాగడంతో గ్రామస్తులు వాటిని వీక్షించారు.గొర్రె పోటీల్లో ఇలాంటి విన్యాసాలు చేయడం అరుదని ఈ విన్యాసంలో చివరకు ప్రాణాలు కూడా కోల్పోతాయన్నారు.

## ఐకెపి కొనుగోలు సెంటర్ తూకంలో మోసం..

**“సూర్యరేఖ” దినపత్రిక కథనానికి స్పందించిన జిల్లా అధికారులు**



**నిజాంపేట,మే12** మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం తూకం మోసం జరిగిందని “సూర్యరేఖ” దినపత్రికలో వచ్చిన కథనానికి సోమవారం డిపిఎం మోహన్,స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్,ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు.ఈ విచారణలో తూకంలో మోసం వాస్తవమేనని తేలడంతో ఇందుకు కారణమైన వివోఏ మంజులను తొలగించినట్లు తెలిపారు.అదనపు బాధ్యతగా సీసీ లక్ష్మికి అప్పగించారు.కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరిగినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఇట్టి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్ఐ ఇమాద్,సీసీ లక్ష్మి,గ్రామ రైతులు దుర్గోల లింగం పోచయ్య,నరేందర్ నాయక్,శ్రీనివాస్ నాయక్ రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి..




**నిజాంపేట,మే12(సూర్యరేఖ)** రైతులు తప్పకుండా ఫార్మర్ రిజిస్టర్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఏఈఓ రమ్య,కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు కొరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రామాణికం కొరకు ప్రతి ఒక రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దీనికోసం రైతులు పట్టా పాసుబుక్,ఆధార్ కార్డు,ఆధార్ లింకు గల మొబైల్ ఫోను తీసుకొని రైతు వేదికలో మండల విస్తీర్ణ అధికారులకు అందజేయాలన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియం చేసుకోవాలన్నారు.

## సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు యోగ కార్యక్రమం..

**మండల విద్యాధికారి యాదగిరి**



**నిజాంపేట,మే12(సూర్యరేఖ)** మండలంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో సోమవారం సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఎంఈఓ సాంగని యాదగిరి యోగా, ఆటలు,పాటలు,వినూత్న కార్యక్రమాల ద్వారా నేర్పించారు.6 నుంచి 9వ తరగతుల విద్యార్థులు సమ్మర్ క్యాంపుకు రావాలని సూచించారు. విద్యార్థులకు ఆటపాటలతో పాటు స్నాక్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని.ఈ సమ్మర్ క్యాంపు ద్వారా కంప్యూటర్ యోగ ఆటలు,పాటలు విద్యార్థి సామర్థ్యాల అనుగుణంగా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలోసిఆర్పి రాజు,టీచర్ రోజా,విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య


# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్





**చేగుంట,మే12(సూర్యరేఖ)**ధాన్యం కొనుగోలు కేంద్రాలను చేగుంట తహసీల్దార్ శ్రీకాంత్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ...చేగుంట మండలంలో మొత్తం 26 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు సుమారు 1.25,000 క్వింటాల్ల వరి ధాన్యం సేకరించినట్లు తెలిపారు. మండలంలోని 3300 రైతుల నుండి సేకరించగా సుమారు 2600 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో సదరు నగదును జమ చేయడం జరిగింది.పిట్ల తండా రుక్మాపూర్, చేగుంట గ్రామాలలో ధాన్యం సేకరణ పూర్తి చేసి కొనుగోలు కేంద్రాలను మూసివేయడం జరిగింది. ఈ పరిశీలనలో తహసీల్దార్ శ్రీకాంత్,డిప్యూటీ తహసీల్దార్ స్వప్న,మండల ఆర్ఐ జయభారత్ రెడ్డి, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రేణుకా మాత కల్యాణ మహోత్సవం








**అమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి..**

**కొల్చారం,మే12(సూర్యరేఖ)** ఆదిశక్తి పరాశక్తి అమ్మ రేణుకా మాత జమదగ్నిల వివాహం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రమైన కొల్చారం రేణుక మాత ఆలయ ప్రాంగణంలో రంగంపేట ఆశ్రమ పిఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి దివ్య ఆశీస్సులతో కనులవిందుగా శ్రీ రేణుకా మాత జమదగ్నిల కళ్యాణ మహోత్సవం గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ పురోహితులు కోలాచల శ్రీనివాస్ శర్మ,ఆలయ పూజారి కృష్ణ శర్మ మంత్రోచ్ఛారణలతో కళ్యాణ మహోత్సవం జరుగగా కళ్యాణంపై గౌడ సంఘ సభ్యులు పాల్వంచ సభిత శ్రీధర్ గౌడ్ దంపతులు కళ్యాణంపై కూర్చుని కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా ఉదయం అమ్మ వారికీ అభిషేకం అర్చన ప్రత్యేక పూజలు చేశారు.అలాగే నల్గొండ చౌటుప్పల్ కు చెందిన అనిత శేఖర్ గౌడ్,లు అమ్మ వారికీ బంగారు ముక్కు పుడకను అందజేశారు. కళ్యాణ మహోరీత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.వారిని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.అనంతరం మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

**– రేణుకా మాతను దర్శించుకున్న భాజపా జిల్లా అధ్యక్షులు..**

**వాల్దాస్ మల్లేష్ గౌడ్**

రేణుకా మాత వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం గౌడ సంఘం సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ఐదు సంవత్సరాల క్రితం కొల్చారం గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్మించడం జరిగింది.ప్రతి సంవత్సరం అమ్మవారి కళ్యాణం, బోనాల నిర్వహణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నందుకు గౌడ సంఘ సభ్యులను అభినందించారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ పెద్దలతో పాటు తదితర గ్రామాల నుండి వచ్చిన పెద్దలకు గౌడ సంఘ సభ్యులఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ ఉత్సవ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరెంటు ఉమాదేవి రాజాగౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు అరుణ కృష్ణగౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్, సంఘ సభ్యులు రామకృష్ణగౌడ్ దుర్గగౌడ్ అశోక్ గౌడ్, శివకుమార్ గౌడ్,బిజెపి మండల అధ్యక్షులు ఘనాపూర్ హరీష్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పల్లె రవికాంత్,గిరిజన మోర్చా అధ్యక్షులు పూల్ సింగ్,అరుణ్ గౌడ్,మలావత్ అంజా కురుమ మానయ్య,జిల్లా నాయకులు నారాయణరెడ్డి,వెల్మకన్నె రాజేందర్,గుండం శంకర్ వెంకట్ గౌడ్,లక్ష్మీనారాయణ గౌడ్,కిరణ్ గౌడ్,వెంకట్ గౌడ్,రాజేందర్ గౌడ్,దుర్గాప్రసాద్ గౌడ్ రామాగౌడ్, జూలకంటి సంగమేశ్వర్ పాపాగౌడ్,లక్ష్మణ్ గౌడ్, ఉపేందర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,యాదగౌడ్,గణేష్ గౌడ్, నారగౌడ్,శేఖర్ గౌడ్ అరుణ్ కుమార్ గౌడ్,ప్రతాప్ కుమార్ గౌడ్ క్రాంతి కిరణ్ గౌడ్,దిక్షిత్ గౌడ్,సజయ్ గౌడ్ గ్రామపెద్దలు ప్రభాకర్,దేవనగారి శేఖర్,సొసైటీ చైర్మన్ నాగురి మనోహర్,మహేశ్వర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్,లు చిన్న రాములు,వై.కృష్ణ బంధుమిత్రులు తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## పీఎం కిసాన్ లో నమోదు అవకాశం కల్పించాలి
## జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్



**కామారెడ్డి.మే12(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పెట్టుబడి సాయం పథకంలో తెలంగాణాలో కొత్తగా లబ్ధిదారుల నమోదుకు అవకాశం కల్పించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారుల సంఖ్య ఏటా గణనీయంగా తగ్గుతోందని ఈ పథకం కింద అర్హులైన రైతులందరికీ పెట్టుబడి సాయం అందడం లేదన్నారు.దీనికి ప్రధాన కారణం లబ్ధిదారులు చనిపోవడం,కొత్తగా రైతుల నమోదు ప్రక్రియ చేపట్టకపోవడమేనని అయన అన్నారు 2019 జనవరి 31 వరకు పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్న రైతులను మాత్రమే పీఎం కిసాన్ పథకానికి అర్హులుగా పరిగణించడంతో ఆ తర్వాత నూతనంగా పట్టా పాస్ బుక్ పొందిన కొత్త రైతులు ఈ పథకానికి దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం ఈ కటాఫ్ తేదీని సడలించకపోవడంతో అర్హులైన కొత్త రైతులకు పెట్టుబడి సాయం అందడంలేదన్నారు తెలంగాణలో అమలవుతున్న రైతుభరోసా పథకం ద్వారా అర్హులైన రైతులందరికీ దశలవారీగా పంట పెట్టుబడి సాయం అందిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గాని,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద ఇప్పటికైనా రైతుల శ్రేయస్సు దృష్ట్యా కటాఫ్ తేదీని తొలగించి అర్హులైన రైతులందరికీ అవకాశం కల్పించి పీఎం కిసాన్ పెట్టుబడి సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## ఐకెపి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన

**మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి**



**నిజాంపేట,మే12(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ రాంపూర్ నందగోకుల్, బచ్చు రాజు పల్లి,గ్రామాలలో సోమవారం ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలను మండల వ్యవ సాయ అధికారి సోమలింగారెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ. కొనుగోలు వేగవంతం చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వ హకులకు సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. రైతులు వరి ధాన్యం తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విస్తీర్ణ అధికారి శ్రీలత, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుమల స్వామి ఆలయాన్ని దర్శించుకున్న మాధవనంద సరస్వతి..



**నిజాంపేట,మే12(సూర్యరేఖ)**మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శ్రీ తిరుమల స్వామి ఆలయాన్ని సోమవారం తోగుట పీఠాధిపతి మాధవనంద సరస్వతి ఆలయంలోని వెంకటేశ్వర స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు వెంకట రామ్మోహన్ శర్మ,ఆలయ చైర్మన్ అక్కపల్లి రామ్ రెడ్డి,డైరెక్టర్ బజా రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా..

**శుభోదయం మైలార్ దేవ్ పల్లి కార్యక్రమంలో ఎస్.వెంకటేష్ కురుమ**



**రాజేంద్రనగర్,మే12(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల్లో ఉంటూ పని చేస్తుందని మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు.పార్టీ యువ నాయకుడు,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ అధ్యక్షతన శుభోదయం మైలార్ దేవ్ పల్లి ప్రధాన గ్రామంలో పర్యటించారు.అందులో భాగంగా ఉమ్మడి హనుమాన్ దేవాలయం వీధిలో ఎక్కడ చూసినా సివరేజ్ మ్యానుహెూల్ పొంగి మురికి నీరు రోడ్లపై ఏరులై పారుతుందని స్థానికంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.దీంతో పాటు మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలకు కనీసం ట్యాంకర్ల ద్వారా మంచి నీరు అందించడానికి చర్యలు తీసుకోవడం లేదన్నారు.అభివృద్ధి,ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రధాన ఎజెండాగా చేసుకొని అనునిత్యం శ్రమిస్తున్నానని తెలిపారు.స్థానిక ప్రజా ప్రతినిధులు సైతం ఈ సమస్యలపై దృష్టి సారించకపోవడం ఏంటని ప్రశ్నించారు.ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని పార్టీ తరపున కోరారు.ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించానని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువ అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎన్.రాముయాదవ్,మైసి రెడ్డి,రాజేష్ యాదవ్ అరుణ్ ముదిరాజ్ చిరంజీవి కొంపల్లి జగదీష్,రాజు,ఆప్కో రాజు,భగవాన్ దాస్,రాజు ప్రవీణ్ వెంకటరమణ,అశోక్ కుమార్ సందీప్ భాస్కర్ సునీల్ సరికొండ దుర్గేష్, భూదేవి,సరిత,అరుణారెడ్డి,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య





బడి బాట కార్యక్రమంలో ఎలకుర్తి పాఠశాల ఉపాధ్యాయులు

**టేక్మాల్,మే12(సూర్యరేఖ)** బడి బాట కార్యక్రమం అనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతి సంవత్సరం ప్రారంభించబడే ఒక కార్యక్రమం,దీని లక్ష్యం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడం,పాఠశాలల నాణ్యతను మెరుగుపరచడం.ఇందులో భాగంగానే జడ్పిహెచ్ ఎస్ ఎలకుర్తి పాఠశాల ఉపాధ్యాయ బృందం. విద్యార్థుల ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ఎలకుర్తి పాఠశాల హ్యాబిటేషన్ గ్రామమైన అచ్చన్నపల్లిలో ఉపాధి హామీ పనులు నిర్వహించే ప్రాంతానికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో పదవ తరగతి విద్యార్థుల ప్రతిభ, ప్రగతి,గూర్చి వివరించి ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలతో దిటుగా విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చి దిద్దుతుందని,కాబట్టి ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను కోరడం జరిగింది. అదేవిదంగా ప్రతి హ్యాబిటేషన్ లో అనగా అచ్చన్నపల్లి కొరంపల్లి,ఎనికే పల్లి ఎలకుర్తి, చిత్రియాలా గ్రామ చౌరస్థలలో ఫ్లెక్సీలను,కర పత్రాలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు షాంసన్ రెడ్డి,సిద్దార్థ్ శంకర్ రావు శేఖర్,నరేష్,శ్రీ విద్య,అరుణ శేరిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్య పాల్గొన్నారు.

# భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణోత్సవానికి ఆహ్వానం






ఆహ్వాన పత్రిక అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**టేక్మాల్,మే12(సూర్యరేఖ)** టేక్మాల్ మండలం బొడ్మట్ పల్లి గ్రామంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కల్యాణోత్సవనికి ఈనెల 14వ తేదీ ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహకి గ్రామ కాంగ్రెస్ కమిటీ తరపున ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకరప్ప,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి,గ్రామ ఉపాధ్యక్షుడు బాలయ్య,ప్రధాన కార్యదర్శి విఠల్,కార్యదర్శి డాకయ్య,ఇందిరమ్మ కమిటీ మెంబర్ నర్సింలు, కాంగ్రెస్ నాయకులు ముద్దాపురం రవి,తలారి అవినాష్ కుమార్,బాలరాజ్,భవాని అంజయ్య, గోపాల్,శ్రావణ్,పీరయ్య,తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్రం వచ్చిన అభివృద్ధికి నోచుకోని యూసుపూర్ గ్రామం

**అందోల్,మే12(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా అందోల్ రాయికోడ్ మండలంలోని యూసుపూర్ గ్రామం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉన్నది. స్వాతంత్రం వచ్చిన నాటినుండి కాంగ్రెస్ పార్టీకి కంచు కోటగా ఉన్న మారుమూల ప్రాంతమైన యూసుపూర్ గ్రామం ఇప్పటి వరకు అభివృద్ధికి నోచుకోవడం లేదు.గ్రామంలో రోడ్లు,డ్రైనేజీ,విద్యుత్ దీపాలు,పలు సమస్యలు పట్టిపీడిస్తున్నాయి.వర్షం పడితే గ్రామానికి వెళ్లాలంటే వాగుపై పెద్ద వరద ప్రవహిస్తుంది. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ఒక్క విషయంలో మండలంలోనే అభివృద్ధిలో యూసుపూర్ గ్రామం వెనుకబడింది.రాజకీయ నాయకులు ఎన్నికల్లో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ప్రగాడాలు చెప్తారు తప్ప చేసింది ఏం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.ఎన్నో ప్రభుత్వాలు వచ్చి పోయాయి తప్ప చేస్తా ఆ గ్రామాన్ని పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. గ్రామంలో ప్రజలు పడుతున్న కష్టాలు రాజకీయ నాయకులు అధికారులుపట్టించుకున్న పాపాన పోలేదు.నీరు,మురికి కాలువలు,చెత్త,సరైన రోడ్లు లేక యూసుపూర్ గ్రామం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పార్టీకి కంచు కోట అలాంటి గ్రామాన్ని ఒక్కరు కూడా అభివృద్ధి చేయడంలో రాజకీయ నాయకులు విఫలం అయితున్నారు. గ్రామానికి వెళ్తుండగానే మొట్టమొదట దర్శనం ఇచ్చేది మురికి నీరు, ఒక్క ఇంటికి కూడా నల్ల నీరు రాదు,ఎస్సీ కాలనీ ప్రజలు బాయి ద్వారా బొక్కెన సహాయంతో వాటర్ తెచ్చుకుంటారు. అక్కడ పొద్దున్న నుండి జనలు జాతరల వరుసగా నిలబడి నీరు తోడుకుంటూ దాహం తీర్చుకుంటారు.కానీ అధికారులు మాత్రం పన్నులు కట్టించుకుంటూరు. ప్రజలు పడుతున్న కష్టాలు మాత్రం తీర్చారు.ప్రజల సమస్యలు పట్టించుకోవాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా యూసుపూర్ నుండి ధర్మపూర్ మీదుగా రాయికోడ్ వరకు రోడ్డు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. కానీ ఇప్పటి వరకు పనులు మొదలు పెట్టలేదు. ఇప్పటికైనా గ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.




## ఇందిరాగాంధీ స్టేడియంలో లాంగ్ టర్మ్ క్రికెట్ కోచింగ్ క్యాంపు ప్రారంభం..

మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



**మెదక్,మే12(సూర్యరేఖ)** సోమవారం మెదక్ లోని ఇందిరా గాంధీ స్టేడియంలో లాంగ్ టర్మ్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ను మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...జాతీయ క్రీడాకారుడు కానిస్టేబుల్ సాయి ఆధ్వర్యంలో ఈ కోచింగ్ క్యాంప్ నడుస్తుందని పేద పిల్లలు,పోలీస్ సిబ్బంది పిల్లలు ఈ కోచింగ్ క్యాంపులో పాల్గొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డి.ఎస్పీ ప్రసన్న కుమార్,ఏఆర్.ఎస్పీ రంగా నాయక్,మెదక్ టౌన్ సీఐ నాగరాజు,ఆర్ఐ శైలందర్,సిబ్బంది పాల్గొన్నారు

## గురుపీఠం విగ్రహ ప్రతిష్టకు ఆహ్వాన పత్రిక అందజేత



**శివంపేట,మే12(సూర్య రేఖ)**భగలాముఖి అమ్మవారిని దర్శించి దేవాలయ ప్రాంగణంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శ్రీ జిన్నారం శివకుమార్ గౌడ్,ట్రస్ట్ సభ్యులు జిన్నారం శ్రీనివాస్ గౌడ్,పబ్బ మహేష్ గుప్తా,రాజ్యం బిక్షపతి అందరూ కలిసి భగలాముఖి ఉపాసకులు శాస్తుల వెంకటేశ్వర స్వామికి సభ్యులు శాస్త్రుల పురుషోత్తమ శర్మ,శాస్తుల దేవదత్త శర్మలకు జూన్ 5వ తేదీన శ్రీ గురు పీఠంలో జరిగే శ్రీ దత్తాత్రేయ మహాస్వామి,శ్రీ షిరిడి సాయిబాబా దివ్యమూర్తుల ప్రతిష్ట కార్యక్రమానికి సాదరంగా ఆహ్వానించి ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## సేవా కార్యక్రమాల్లో మేటి తహశీల్దార్ సతీష్



**మందమర్రి,మే12(సూర్యరేఖ)**సేవను పరమార్ధంగా మార్చుకుని తహశీల్దార్ గా పారదర్శకతతో విధులు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తూ,ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు సహృదయుడు మండల తహశీల్దార్ పనకంటి సతీష్ కుమార్.గత పదిహేను రోజుల క్రితం నుంచి ప్రతి రోజు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి వెళ్ళే ప్రజలకు అంబలి పంపిణీతో మొదలైన ప్రస్థానం మజ్జిగ,నిమ్మకాయ షర్బత్,గోలి సోడా,దద్దోజనం ఇలా వినూత్నంగా ఆలోచించి తన సొంత ఖర్చులతో రోజుకో స్పెషల్ తో మంచి నాణ్యతతో కూడిన వెరైటీలను ఉచితంగా పంపిణీ చేసి ప్రజలను అబ్బురపరిచాడు.భూ బాధితుల మొర ఆలకించి వారి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం కనుగొంటూ బాధితులకు కొండంత అండగా ఉంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తూ మరోవైపు సామాజిక సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అందరి మన్ననలు పొందుతున్నారు.గత పదిహేను రోజులపాటు నిర్విరామంగా చేపట్టిన పంపిణీ సోమవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో మండల తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల నుండి పనుల నిమిత్తం ప్రతి రోజు అనేక మంది తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే వారికి వేసవి దృష్ట్యా వారికి తన వంతుగా తనకు తోచిన విధంగా సేవ హస్తాన్ని అందించానని తెలిపారు. ఈ కార్యక్రమం తనకు ఎంతో తృప్తినిచ్చిందని,అవధులు లేని ఆనందం కలిగిందని హర్షం వ్యక్తం చేశారు.మండల తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తనదైన శైలిలో విదులు నిర్వహిస్తూ మండల ప్రజలకు,రైతులకు,విద్యార్థులకు అనేక రకాల సేవలు అందిస్తూ అందరి నోట శభాష్ అనిపించుకుంటున్నారు.

# మణికొండలో నిర్లక్ష్యంగా జలమండలి అధికారుల పని తీరు




**ఇబ్బందులు పడుతున్న ప్రజలు..**
**ప్రజాభిప్రాయ సేకరణలో సీతారాం ధూళిపాళ**

**రాజేంద్రనగర్,మే12(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీలో జలమండలి అధికారుల తీరు అభ్యంతరకరంగా ఉందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారం ధూళిపాళ అన్నారు.గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు సోమవారం నెక్నాంపూర్ పరిధి అల్కాపూర్ రోడ్డు 2,3 పరిసర ప్రాంత ప్రజలతో మమేకమై వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల సేకరించారు.కంచే చేను మేస్తే అన్న సామెతకు అనుగుణంగా హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ పనిచేస్తుందని స్థానికులు అభిప్రాయం తెలియజేశారు.పలుకుబడి,పరిచయాలు ఉన్న వారికేమో కావాల్సినంత నీరు,లేని వారికి కనీసం తాగడానికి కూడా నీళ్ల కరువు చందంగా ఉన్నదని వాపోయారు.తాగడానికి కూడా నీళ్లు అందించలేని హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ బిల్లుల రూపంలో మాత్రం జనాల జేబులకు చిల్లులు వేస్తున్నారని ఆరోపించారు.గతంలో ఉన్న అధికారుల చేతివాటం కారణంగా కొందరికీ మంచినీళ్లు,కొందరికీ కన్నీళ్లు మిగిల్చారన్నారు. కావున అల్కాపూర్ టౌన్షిప్ లో ఇచ్చిన ప్రతి లైను,కనెక్షన్ పై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఫిబ్రవరి 6 వ తేదీన పరోక్షంగా ప్రారంభింపబడ్డ 2.5 ఎంఎల్డీ స్పోర్ట్స్ పార్కులో నిర్మించిన మంచినీటి రిజర్వాయర్,నేటి వరకు అందుబాటు లోకి రాకపోవడం అత్యంత శోచనీయమని, మంచినీటి సమస్యకు పరిష్కారం కోసం 2.5 ఎంఎల్డీ మంచినీటి రిజర్వాయర్ను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.మంచినీళ్లు సరిగ్గా రావడంలేదని ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన వారిని మర్రిచెట్టు దగ్గర ఉన్న హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్లో ఒక ఆఫీసర్ మున్ముందు ఎలాంటి ఫిర్యాదు చేయమణి వ్రాత పూర్వక బాండ్ రాసి ఇవ్వమని కోరినట్లు తెలిపారు.సేవా భావంతో ఉండవలసిన సంస్థ బెదిరింపు ధోరణితో వ్యవహరించడం పూర్తిస్థాయిలో ఖండించారు. రోజు విడిచి రోజు తీసుకువెళ్లాల్సిన చెత్తను వారానికి ఒకసారి మాత్రమే తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. రోడ్ నెంబర్ 2,3 లో పలు బహుళ అంతస్థ సముదాయాలు వెలసిన కారణంగా వాటికి అనుగుణంగా డ్రైనేజీ లైన్లు వేయాలని అన్నారు.ఈ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్ అందె లక్ష్మణ్ రావు,బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి ఏర్పుల శ్రీకాంత్,యాలాల కిరణ్ భానుచందర్ సుమనళిని బొడ్డు శ్రీధర్,బాలాజీలు పాల్గొన్నారు.

# ఆర్టీఐ కమిషనర్ గా రాజేంద్రనగర్‌కు చెందిన దేశాల భూపాల్




**ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**రాజేంద్రనగర్,మే12(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నియామకాలు చేపట్టింది.రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కమిషనర్లుగా నలుగురిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.గత కొంతకాలంగా ఈ పదవులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర సమాచార కమిషనర్లుగా పి.వి శ్రీనివాసరావు,మోహిసినె పర్వీన్,దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి,లు నియమితులైనారు.వీరు మూడు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగుతారు.నూతనంగా నియమితులైన వారిలో రాజేంద్రనగర్‌కు చెందిన దేశాల భూపాల్ ఉండటం విశేషం..పౌరులకు సమాచారం అందించడంలో ఆర్టీఐ చట్టం కీలక పాత్ర పోషిస్తున్న విషయం విదితమే.ఈ నలుగురు కమిషనర్ల నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేసింది.వీరు త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు.ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత,జవాబుదారీతనం పెంచడంలో సమాచార కమిషన్ పాత్ర అత్యంత ముఖ్యమైంది. అయితే రాజేంద్రనగర్ కు చెందిన దేశాల భూపాల్ కు రాష్ట్ర సమాచార కమిషనర్ సభ్యులుగా నియమితులు కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**రాజేంద్రనగర్ లో హర్షాతిరేకాలు..**

రాజేంద్రనగర్ ఇంద్రారెడ్డినగర్ కి చెందిన దేశాల భూపాల్ న్యాయవాదిగా కొనసాగుతున్నారు.ఎంఎ పొలిటికల్ సైన్స్ తో పాటు ఉస్మానియ



యూనివర్శిటీ నుంచి ఎల్ఎల్ బీ పూర్తి చేశారు.మామిడిపూడి వెంకట రంగయ్య ఫౌండేషన్ (ఎంవీఎఫ్) ద్వారా ఆయన బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం చాలా సంవత్సరాలు పనిచేశారు.న్యాయ సలహా కేంద్రాలను ఏర్పాటు చేసి అనేక మందికి న్యాయ సలహాలను అందజేశారు.కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ లో రాష్ట్ర కో-కన్వీనర్ గా పనిచేస్తున్నారు.దేశాల భూపాల్ రాష్ట్ర సమాచార కమిషనర్ నియమితులు కావడంతో ఆయన స్నేహితులు,స్థానికులు, జర్నలిస్టులు ఎస్.వీరాంజనేయులు,క్యాసారం శంకర్ రావు,అప్పారెడ్డి గూడెం భీమయ్య, ఎం.బాలసుబ్రమణ్యం,యు.శ్రీకాంత్,లు శుభాకాంక్షలు తెలియజేశారు.పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘం నాయకుడు డాక్టర్ కాటం శ్రీధర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రజా సంబందాల అధికారి డాక్టర్ వన్నోజ్ సుదాకర్,లు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

## పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఘన సన్మానం..




**రామాయంపేట,మే12(సూర్య రేఖ)** రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామంలో 2024-25 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థిని,విద్యార్థులకు గ్రామానికి చెందిన యువ నాయకులు కాముని సంతోష్ అభినందన కార్యక్రమం నిర్వహించి వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామాయంపేట సిఐ వెంకట రాజాగౌడ్,ఎస్సై బాలరాజ్ విద్యార్థులకు అభినందనలు తెలిపి విద్యార్థులకు భవిష్యత్తు గురించి వివరించడం జరిగింది.ఈ సందర్భంగా కాముని సంతోష్ మాట్లాడుతూ..పదవ తరగతి పాసైన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.అలాగే గ్రామానికి సంబంధించిన విద్యార్థులకు విద్యాపరంగా ఏ అవసరం ఉన్న అందుబాటులో ఉంటానని మీరందరు కూడా మంచి విద్యను అభ్యసించి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశీస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు బోయిని రంజిత్,చెన్న కాముని శ్యామ్ కుమార్,తుపాకుల మహేష్,డప్పు భాను గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మ కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**రామాయంపేట,మే12(సూర్య రేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గోల్పర్తి గ్రామ శ్రీ పెద్దమ్మ దేవాలయ 8వ వార్షికోత్సవ పెద్దమ్మ పెద్ధిరాజుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరై ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి మొక్కుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి సుప్రభాత రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్,వినయ్ సాగర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి..



**రామాయంపేట,మే12(సూర్య రేఖ)** రామాయంపేట మండలం గోల్పర్తి శ్రీ పెద్దమ్మ దేవాలయం జాతర ఉత్సవాలకు సోమవారం మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం దేవాలయంలో అమ్మవారిని నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలు కలిగి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని తాను అమ్మవారిని మొక్కుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చింతల రాములు,సుభాష్ నాయక్,మహేష్, మల్యాల కిషన్,దేవాలయ కమిటీ అధ్యక్షులు చింతకింది బసవయ్య, ముదిరాజ్ సంఘం ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**అదిలాబాద్ :** ప్రజల రక్షణ, భద్రతకై 24 గంటలు బాధ్యతాయుతంగా పని చేసే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ.సరైన సమయంలో న్యాయం జరిగినప్పుడు బాధితులకు లబ్ధి చేకూరుతుంది. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ.దాదాపు 30 సమస్యలను జిల్లా ఎస్పీకి తెలియజేసిన ఫిర్యాదు దారులు. సమస్యలను విన్న వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు.

సోమవారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ముఖ్య అధికారిని జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదుదారులు కలిసి సమస్యలను తెలియజేశారు. దాదాపు 30 మంది ఫిర్యాదు దారులు ఫిర్యాదులను సమర్పించగా అందులో కుటుంబ కలహాలు, కుటుంబ సమస్యలు, భార్యా భర్తల సమస్యలు, పలు కేసుల సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలను ఇచ్చి ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

# అవాంఛనీయ కార్యక్రమాలను అరికట్టడానికే 'ఆపరేషన్ చబుత్ర'




**సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి**

**మందమర్రి,మే12(సూర్య రేఖ)** రాత్రిపూట వీధుల్లో సంచరించే జూలాయిలను అదుపులోకి తీసుకుని,వారు చేసే అవాంఛనీయ కార్యక్రమాలను అరికట్టడానికి ఆపరేషన్ చబుత్ర నిర్వహిస్తున్నామని పట్టణ సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు.రాత్రి పూట జరిగే నేరాలను నియంత్రించేందుకు సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు సిబ్బందితో కలిసి శనివారం అర్ధరాత్రి పట్టణాన్ని అష్టదిగ్బంధనం చేశారు.రోడ్లపై అర్ధరాత్రి ఆవారాగా అనుమానా స్పదంగా తిరుగుతున్న 30 మందిని అదుపులోకి తీసుకొని,వారి వద్ద నుండి 18 బైకులు,1 కారు,5 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.అలాగే మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఇద్దరిపై డీడీ కేస్ లు నమోదు చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ..అర్ధరాత్రి అరుగుల మీద బాతకానీలు కొడుతూ,రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీ వాళ్లకు ఇబ్బందులకు గురిచేసిన జులాయిలను,మద్యం మత్తులో వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తూ,గొడవలు సృష్టిస్తూ అనుమానస్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.చబుత్ర నిరంతరం నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలకు మైనర్లు,30 సంవత్సరాలలోపు వారే అధికంగా ఉంటున్నారని వీరికి కౌన్సిలింగ్ చేసి మార్పు తీసుకొచ్చినట్లైతే నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.నేరరహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి పట్టణవాసులు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మందమర్రి రామకృష్ణాపూర్ కాసిపేట ఎస్సైలు సర్కిల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి

**అర్జీలను పెండింగ్లో పెట్టొద్దు:**
**ప్రజావాణికి 46 ఫిర్యాదులు..**
**జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్**



**రంగారెడ్డి జిల్లా,మే12(సూర్యరేఖ)** ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారన్నారు.ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 46 ఫిర్యాదులను వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు.రెవెన్యూ శాఖ 21,ఇతర శాఖలకు 25, మొత్తం 46 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ కవ్వగూడలో ఎస్ఎస్కే భవన్

**బిల్డింగ్ ఎలివేషన్ విడుదల..**



**శంషాబాద్,మే12(సూర్యరేఖ)** శంషాబాద్ కవ్వగూడలో నిర్మించనున్న ఎస్ఎస్కే భవన్కు ప్రతిపాదిత ప్లాన్ బిల్డింగ్ ఎలివేషన్ను విడుదల చేసింది.ఈ సందర్భంగా ఎస్ఎస్కే సమాజం భవన్ ప్రతిపాదిత ప్లాన్,బిల్డింగ్ ఎలివేషన్ను అధికారికంగా విడుదల చేసింది.ఈ ప్రత్యేక భవనం,సమాజానికి చెందిన వివిధ సామాజిక కార్యకలాపాలకు కేంద్రంగా,అలాగే సమాజ అధికార కార్యాలయానికి నిలయంగా మారబోతోంది. రాజేంద్రనగర్ సమాజ సభ్యులందరికీ కీలక కేంద్రంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి ఎస్ఎస్కే సమాజం రాజేంద్రనగర్ అధ్యక్షులు డాక్టర్ ఆనంద్ రావు మేంగ్జీ,సభ్యులు,అందరూ ఈ కలల ప్రాజెక్ట్ విజయవంతంగా అమలవ్వాలంటే దానాలు ఇవ్వాలని,నిధుల సేకరణలో చురుకుగా పాల్గొనాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.ఈ విశిష్ట కార్యక్రమానికి కార్యదర్శులు,సమాజ నాయకులు హాజరై తమ విలువైన సూచనలు అందించారు.వీరిలో ఉమేశ్ చవాన్ ఉపాధ్యక్షుడు రాజేష్ హబీబ్,ప్రధాన కార్యదర్శి,రాజనీకాంత్ తిర్మల్,ఖజానాదారు,లోకేశ్ రత్నపూరి,కార్యవర్గ సభ్యుడు,జ్యోతి రాజ్కుమార్, రాంలాల్ చవాన్ సమాజ సలహాదారులు పాల్గొన్నారు.ఈ సమావేశానికి సభ్యుల నుంచి గొప్ప స్పందన లభించింది.అనేక మంది సభ్యులు నిధుల సేకరణకు తమ మద్దతును ప్రకటిస్తూ ముందుకు వచ్చారు. ప్రతిపాదిత ఎస్ఎస్కే భవన్ రాజేంద్రనగర్ ఎస్ఎస్కే సమాజం ఐక్యత, అభివృద్ధికి ప్రతీకగా రూపుదిద్దుకోనుంది. ఇది సమాజ సభ్యుల సమిష్టి కలలు,ఆశయాలను ప్రతిబింబించే భవనంగా రూపొందనుందని పలువురు పేర్కొంటున్నారు.

## రామాయంపేటలో ప్రజావాణి కార్యక్రమం..



**రామాయంపేట,మే12 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గతంలో రేషన్ కార్డులో వివాహమైన వారు పేర్లు తొలగింకోవాలని వచ్చిన వార్తలకు స్పందించి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వివాహమైనటువంటి వారి పేర్లను రేషన్ కార్డుల నుండి తొలగించాలని,ప్రజావాణిలో ఈ వారం 16 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.అలాగే పలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు రాగా వాటిని త్వరలో పరిశీలించి పరిష్కారం చేస్తామని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సమస్యలు ఉంటే నేరుగా ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ జన్మదిన వేడుకలు



**బెల్లంపల్లి,మే12(సూర్య రేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని వంద పడకల ప్రభుత్వాసుపత్రిలో తాజా మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ బత్తుల సుదర్శన్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ యువ నాయకులు దాగం చరణ్ ఇన్ పేషెంట్స్ కు పాలు,పండ్లు,బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడంతో పాటు కూరగాయల మార్కెట్ కాంటా చౌరస్తా వద్ద మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ..బత్తుల సుదర్శన్ బెల్లంపల్లి ప్రజలకు ఎంతో ఎనలేని సేవ చేశారని,మున్సిపాలిటీ అభివృద్ధితోపాటు మున్సిపాలిటీలో చాలా ఏళ్లుగా ఉన్న సమస్యలను పరిష్కరించడంలో చురుకైన పాత్ర పోషించారని,సుదర్శన్ సేవలను ప్రజలు ఇంకా కోరు కుంటున్నారని,ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఉన్నత పదవులు పొందాలని బెల్లంపల్లి ప్రజలంతా మనసారా కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు నల్లనాగరాజు,వంశీ,ప్రతాప్,ప్రణీత్,అఖిల్,చింటూ తదితరు లు పాల్గొన్నారు.

## తానాకాన్ 2025 - బ్రోచర్ ఆవిష్కరణ




**కరీంనగర్ :** తానా కాన్ - 2025 తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ 2025వ సంవత్సరానికి గాను కరీంనగర్ లోనీ స్థానిక ప్రతిమ హోటల్ నందు ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి జరుగుతున్న సన్నాహకాలలో భాగంగా ఈరోజు తానాకాన్ 2025 బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమం ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ వాసుదేవ హాస్పిటల్ మాట్లాడుతూ మే నెల 24 25 తేదీలలో టి హెచ్ ఎ ఎన్ ఎ జ 2 కు సంబంధించిన ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల తానా లీడర్స్ సంయుక్తంగా తానాకాన్ 2025 ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి స్థానిక ప్రతిమ హోటల్ నందు ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయని తెలిపారు. ఇట్టి కాన్ఫరెన్స్ నందు మే 24వ తేదీ రోజున సి ఎం ఈ (కంటిన్యూవస్ మెడికల్ ఎడ్యుకేషన్) కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అలాగే మే 25 వ తేదీ రోజున మధ్య చిన్న తరహా హాస్పిటల్ సమస్యల పైన చర్చించడం జరుగుతుందని ఇందులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ( సి ఈ ఏ), హాస్పిటల్ పర్మిషన్స్ (న్యూ అండ్ రెన్యువల్) ., పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, ట్రేడ్ లైసెన్స్, ఎస్. టి. పి., తదితర హాస్పిటల్ సమస్యల పైన చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి నాలుగు సీఎం ఈ క్రెడిట్ పాయింట్స్ ప్రతి డాక్టర్ కి అందుబాటులోకి తేవడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ వాసుదేవ హాస్పిటల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ చాట్ల శ్రీధర్ సివిఎం హాస్పిటల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రాజకుమార్ ఆర్ కే హాస్పిటల్ 25 26వ తేదీలకు కార్యక్రమ ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ అరుణ్ కటారి సాగర హాస్పిటల్, వైస్ చైర్మన్ డాక్టర్ మహేందర్ బాబు, డాక్టర్ సునీల్ బాబు, డాక్టర్ మంజుల, డాక్టర్ శేషశైలజ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమము నందు డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, డాక్టర్ చాట్ల శ్రీధర్, డాక్టర్ రాజకుమార్, డాక్టర్ జగన్మోహన్రావు, డాక్టర్ నరేష్, డాక్టర్ శేష శైలజ, డాక్టర్ రవికాంత్, డాక్టర్ మహేష్, డాక్టర్ నవీన్, డాక్టర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

# ఎస్‌బీఐకి రిజర్వ్ బ్యాంక్ భారీ జరిమానా?

## బిల్‌గేట్స్ రూ.9 లక్షల కోట్లు దానం



మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్‌గేట్స్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తన సంపదలో 99 శాతాన్ని గేట్స్ ఫౌండేషన్‌కు దానం చేయబోతున్నట్టు ప్రకటించారు. ఆ సంపదతో గేట్స్ ఫౌండేషన్ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను భారీ స్థాయిలో చేపట్టనున్నారు. 2045 నాటికి ఆ సంక్షేమ కార్యక్రమాలను పూర్తి చేసి గేట్స్ ఫౌండేషన్‌ను పూర్తిగా మూసెయ్యాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుత లెక్కల ప్రకారం.. బిల్‌గేట్స్ సంపదలో 99 శాతం అంటే 107 బిలియన్ డాలర్లు. భారత కరెన్సీ ప్రకారం రూ.9 లక్షల కోట్లు. అలాగే దాతల నుంచి విరాళాలు కూడా సేకరించి రాబోయే 20 ఏళ్లలో మరో 200 బిలియన్ డాలర్లు (రూ.16 లక్షల కోట్ల రూపాయలకు పైగా)ను కూడా ఖర్చుపెట్టబోతున్నారు. ఈ డబ్బును పూర్తిగా ప్రజారోగ్యం, పేదరిక నిర్మూలన వంటి సేవా కార్యక్రమాలకు వెచ్చించి, ఆపై సంస్థను శాశ్వతంగా మూసివేయాలని యోచిస్తున్నారు. గేట్స్ ఫౌండేషన్‌కు ప్రపంచ కుభేరుడు అయిన వారెన్ బఫెట్ కూడా భారీగా విరాళాలు అందజేస్తుంటారు.

## వాట్సాప్‌లోనూ ఎల్‌ఐసి ప్రీమియం చెల్లింపులు




దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) ఆన్‌లైన్ సేవలను మరింత విస్తరించింది. తాజాగా ప్రీమియం చెల్లింపులు మరింత సులభతరం చేయడానికి వీలుగా వాట్సాప్ బోట్ సేవలను ఆవిష్కరించింది. దీంతో పాలసీదారులు మరింత సౌకర్యంగా చెల్లింపులు జరిపేందుకు వీలుంటుందని ఎల్‌ఐసి పేర్కొంది. పోర్టల్‌లో రిజిస్టర్ కస్టమర్ నుంచి వాట్సప్ ద్వారా సమాచారం ఇస్తే ఆ పాలసీదారుడికి సంబంధించి మొత్తం వివరాలు వెంటనే రానున్నాయని ఎల్‌ఐసి సిఇఒ, ఎండి సిద్ధార్థ మోహంతి తెలిపారు. ఇలా వచ్చిన వివరాల ఆధారంగా యుపిఐ, నెట్ బ్యాంకింగ్, కార్డు ద్వారా ప్రీమియం చెల్లింపులు జరుపుకోవచ్చునన్నారు. దీంతో తమ బీమా ప్రీమియం చెల్లింపులు జరిపేందుకు మరో ప్రత్యామ్నాయం లభించినట్లయ్యిందని పేర్కొన్నారు.

రెండు సందర్భాల్లోనూ బ్యాంకుల లోపాల ఆధారంగా జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ కూడా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరింది. ఈ చర్య బ్యాంకులు నియమాలను పాటించడానికి, అప్రమత్తంగా ఉండటానికి ప్రోత్సహిస్తుంది. నిబంధనలను పాటించనందుకు బ్యాంకులు మరియు చీదీఖీజ లపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఎప్పటికప్పుడు జరిమానాలు విధిస్తూనే ఉంది. కొన్ని రోజుల క్రితం ఆర్‌బిఐ ఇండియన్ బ్యాంక్‌పై జరిమానా విధించింది. ఈ విషయానికి సంబంధించిన వార్తలు ఏమిటంటే ఈసారి నిబంధనలను పాటించనందుకు రిజర్వ్ బ్యాంక్ దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జాన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌పై జరిమానా విధించింది. కొన్ని లోపాల కారణంగా బ్యాంకులపై ఈ చర్య తీసుకుంది. ఈసారి ూదీ× పై =దీ× రూ.1,72,80,000 జరిమానా విధించింది. దీనికి ముందే ూదీ× కి సెంట్రల్ బ్యాంక్ జరిమానా విధించింది. ఈసారి కూడా కొన్ని నియమాలను పాటించనందుకు ూదీ× కి ఈ జరిమానా విధించింది ఆర్బీఐ. వీటిలో 'రుణాలు, అడ్వాన్సులు-చట్టబద్ధమైన, ఇతర పరిమితులు', 'కస్టమర్ రక్షణ- అనధికార ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీలలో కస్టమర్ల బాధ్యతను పరిమితం చేయడం' 'బ్యాంకుల ద్వారా కరెంట్ ఖాతాలను తెరవడం వంటివి ఉన్నాయి. బ్యాంకు కస్టమర్లతో చేసుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం చెల్లుబాటును ప్రశ్నించనందుకు జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. దీనితో పాటు జన



స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌పై ఆర్‌బిఐ రూ. 1 కోటి జరిమానా కూడా విధించింది. బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 నిబంధనలను పాటించనందుకు ఈ జరిమానా విధించింది. నిబంధనలను పాటించనందున కూడా ఈ చర్య తీసుకున్నట్లు ఆర్‌బిఐ స్పష్టం చేసింది.రెండు సందర్భాల్లోనూ బ్యాంకుల లోపాల ఆధారంగా జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ కూడా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరింది. ఈ చర్య బ్యాంకులు నియమాలను పాటించడానికి, అప్రమత్తంగా ఉండటానికి ప్రోత్సహిస్తుంది. ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు ఇటువంటి జరిమానా చర్యలు తీసుకుంటుంది. ఈ రకమైన చర్య బ్యాంకు కస్టమర్లపై ఎటువంటి ప్రభావం చూపదు. బ్యాంకింగ్ కార్యకలాపాలు, వినియోగదారులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు మునుపటిలాగానే కొనసాగుతాయి.

# సెకండ్ హ్యాండ్ కారు కొంటున్నారా?

ఆన్‌లైన్ విధానం కారణంగా కార్ల కొనుగోలు, అమ్మకం రెండూ చాలా సులభతరం అయ్యాయి. అయితే ఇది మోసాల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అలాంటి సందర్భంలో ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతారు.సెకండ్ హ్యాండ్ కారు కొనడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది చాలా పొదుపుగా, సౌకర్యవంతంగా ఉంటుంది. అయితే, ఉపయోగించిన కారును కొనుగోలు చేసేటప్పుడు ప్రజల మనస్సులలో అనేక భయాలు ఉంటాయి. ఉదాహరణకు భారీ మొత్తాన్ని చెల్లించాల్సి రావడం లేదా చట్టపరమైన చర్యల భయం వంటివి. సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన ఆ 5 విషయాల గురించి తెలుసుకుందాం. మీరు సెకండ్ హ్యాండ్ కారు కొన్నప్పుడల్లా తొందరపడి ఏ కాగితాన్ని విస్మరించకండి. కారు గుర్తించి అన్ని వివరాలు తెలుసుకోండి. కారు ఎప్పుడూ ఎటువంటి చట్టపరమైన సమస్యలలో చిక్కుకోలేదని నిర్ధారించుకోండి. బీమాను మీ పేరుకు బదిలీ చేయించుకోండి. కారుకు ఎటువంటి చెల్లింపులు లేవని నిర్ధారించుకోండి. చాలా సార్లు టెస్ట్ డ్రైవ్ సమయంలో కారు మంచి స్థితిలో ఉన్నప్పటికీ తరువాత సరిగ్గా నడపలేరు. అటువంటి పరిస్థితిలో కారు నిపుణుడిని సంప్రదించి ఇంజిన్, బ్రేకులు, పెట్రోల్ ట్యాంక్, టైర్లను తనిఖీ చేయండి. ప్రజలు తమ కారును అమ్మడానికి తరచుగా ఓడోమీటర్‌ను ట్యాంపర్ చేస్తారు. కొంత సమయం



తర్వాత కారు మంచి మైలేజీని ఇవ్వడం లేదని మీరు గ్రహిస్తారు. విక్రేతలు తరచుగా ఇలాంఇవి దాచి పెడతారు. అందుకే సర్వీస్ సెంటర్‌లో మైలేజీని తనిఖీ చేసుకోండి. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఆన్‌లైన్ మార్కెట్‌లో కూడా మంచి డీల్స్ కోసం చూడండి. తరచుగా ఉత్సాహంలో ప్రజలు ఎక్కువ డబ్బు చెల్లించి తరువాత పశ్చాత్తాపపడతారు. అందుకే ఆన్‌లైన్ మార్కెట్‌ను కూడా తనిఖీ చేయాలి. ఆన్‌లైన్ విధానం కారణంగా కార్ల కొనుగోలు, అమ్మకం రెండూ చాలా సులభతరం అయ్యాయి. అయితే ఇది మోసాల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అలాంటి సందర్భంలో ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతారు. నమ్మదగిన ప్రదేశం నుండి మాత్రమే కారు కొనండి.

# రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లి

స్పోర్ట్స్

అనుకున్నదే జరిగింది.. ఊహాగానాలే నిజమయ్యాయి!.. అవును.. టీమిండియా దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. సోషల్ మీడియా వేదికగా సోమవారం ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించాడు. ఇంగ్లండ్‌తో కీలక సిరీస్‌కు ముందు తన నిర్ణయాన్ని ప్రకటించాడు. ఈ మేరకు.. "బ్యాగీ బ్లూ ధరించి టెస్టు క్రికెట్‌లో అడుగుపెట్టి ఇప్పటికి పద్నాలుగు ఏళ్లు గడిచాయి. ఈ ఫార్మాట్లో సుదీర్ఘకాలం కొనసాగుతానని నేను నిజంగా ఊహించనే లేదు. ఈ ఫార్మాట్ ఆటగాడిగా నన్ను ఎంతో పరీక్షించింది. నన్ను తీర్చిదిద్దింది. ఎన్నో పాఠాలు నేర్పించింది. వ్యక్తిగత జీవితంలోనూ నేను వాటిని అనుసరిస్తాను. వైట్ జెర్సీలో ఆడటం వ్యక్తిగతంగానూ ఎంతో ప్రత్యేకమైనది. సుదీర్ఘంగా క్రీజులో ఉండటం.. అందులోనూ గుర్తుండిపోయే చిన్న చిన్న పెద్ద జ్ఞాపకాలు ఎల్లకాలం నాతో పాటే ఉంటాయి. ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడం మనసుకు భారంగా ఉంది.. కానీ ఇందుకు ఇదే సరైన సమయమని అనిపించింది. ఆట కోసం నా సర్వస్వాన్ని ధారపోశాను. అందుకు ఆట కూడా నాకెంతో తిరిగి ఇచ్చింది. నిజానికి నేను చేసిన దాని కంటే.. ఆశించిన దానికంటే ఎక్కువగానే ఇచ్చింది. మనస్ఫూర్తిగా.. కృతజ్ఞతా భావంతో నేను ఈ ఫార్మాట్ నుంచి వైదొలుగుతున్నాను. క్రికెట్‌కు, నా సహచర ఆటగాళ్లకు, నా ప్రయాణాన్ని సుదీర్ఘకాలం కొనసాగించేలా చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.టెస్టు కెరీర్ సంతృప్తికరం. నేనెప్పుడు దీని గురించి తలచుకున్నా తప్పకుండా నా మోముపై చిరునవ్వు వెల్లివిరిస్తుంది. ౘ269.. ఇక సెలవు" అంటూ కోహ్లి ఉద్వేగపూరిత నోట్ షేర్ చేశాడు.




### 2011లో టెస్టుల్లో అరంగేట్రం

కాగా 2008లో వన్డేల ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన విరాట్ కోహ్లి.. ఆ తర్వాత మూడేళ్లకు అంటే 2011లో టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. వెస్టిండీస్‌తో జమైకా వేదికగా టీమిండియా ఆడిన తొలి టెస్టులో క్యాప్ అందుకున్న ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. ఐదో స్థానంలో బ్యాటింగ్ చేశాడు.

### చేదు అనుభవం తర్వాత


తొలి ఇన్నింగ్స్‌లో పది బంతులు ఎదుర్కొని కేవలం నాలుగు పరుగులే చేసి నిష్క్రమించాడు. రెండో ఇన్నింగ్స్‌లో 54 బంతులు ఎదుర్కొని 15 రన్స్ మాత్రమే చేయగలిగాడు. అయితే, ఈ చేదు అనుభవం తర్వాత కోహ్లి తన ఆటను మెరుగుపరచుకున్నాడు.టీమిండియా మేటి టెస్టు బ్యాటర్లలో ఒకడిగా ఎదిగాడు. కెప్టెన్‌గానూ సంప్రదాయ క్రికెట్‌లో భారత్‌ను అగ్రస్థానంలో నిలిపాడు. ఆస్ట్రేలియా గడ్డపై చిరస్మరణీయ విజయం అందించాడు. తన కెరీర్‌లో మొత్తంగా 123 టెస్టులు ఆడిన కోహ్లి 9230 పరుగులు సాధించాడు. అతడి ఖాతాలో 31 అర్ధ శతకాలు, 30 సెంచరీలు, ఏడు డబుల్ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక స్కోరు 254.

### రోహిత్‌తో పాటే..

కాగా టీ20 ప్రపంచకప్-2024లో టీమిండియా చాంపియన్‌గా నిలిచిన తర్వాత.. కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి కోహ్లి అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. తాజాగా రోహిత్ టెస్టులకు గుడ్ బై చెప్పిన ఆరు రోజులకే తానూ వైదొలుగుతున్నట్లు ప్రకటించాడు. కాగా గత కొంతకాలంగా రోహిత్, కోహ్లి టెస్టుల్లో విఫలమవుతున్న విషయం తెలిసిందే. ఇక కోహ్లి చివరగా పెర్త్‌లో ఆస్ట్రేలియా మీద తన టెస్టు సెంచరీ సాధించాడు. ఇక రోహిత్, కోహ్లి వన్డేలలో మాత్రం కొనసాగనున్నారు.

## కోహ్లి రిటైర్మెంట్..

## 12 ఏళ్ల నాటి సంఘటనను గుర్తు చేసుకున్న సచిన్




**ఇంటర్నెట్ డెస్క్:** టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో సుదీర్ఘ ఫార్మాట్‌కు కోహ్లి అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ క్రీడా ప్రముఖులు అభినందనలు తెలుపుతున్నారు. క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ విరాట్ టెస్టులకు గుడ్ బై చెప్పడంపై స్పందించాడు. యువ క్రికెటర్లు తమ కలలను సాకారం చేసుకునేలా స్ఫూర్తినిచ్చే వారసత్వాన్ని కోహ్లీ నిర్మించాడని కొనియాడాడు. అంతేకాకుండా 12 ఏళ్ల క్రితం జరిగిన ఓ సంఘటను సచిన్ గుర్తు చేసుకున్నాడు. తన చివరి టెస్టు మ్యాచ్ రోజు కోహ్లి చేసిన పనిని ఎప్పటికీ మర్చిపోలేనని సచిన్ పేర్కొన్నాడు. 'కోహ్లీ.. నువ్వు టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో నాకు అద్భుతమైన సంఘటన గుర్తుకొచ్చింది. 12 ఏళ్ల క్రితం నా చివరి టెస్టు సందర్భంగా నువ్వు మీ దివంగత తండ్రి ఇచ్చిన ఓ దారాన్ని ఇచ్చేందుకు ప్రయత్నించావు. అది నీకు వ్యక్తిగతమైనది కావడంతో స్వీకరించలేకపోయాను. అయితే, నువ్వు అలా చేయడం నా హృదయాన్ని హత్తుకుంది. నా మనసులో చిరస్థాయిగా నిలిచిపోయింది. అలాంటి దారాన్ని నేను ఇవ్వలేను. దయచేసి నా అభిమానాన్ని, అభినందనలను స్వీకరించండి. ఎంతోమంది యువ క్రికెటర్లు తమ కలలను సాకారం చేసుకునేలా స్ఫూర్తినిచ్చే వారసత్వాన్ని నిర్మించావు. నీ కెరీర్ అద్భుతంగా సాగింది. భారత క్రికెట్‌కు ఎంతో సేవ చేశావు. నీ అద్భుతమైన టెస్టు కెరీర్‌కు అభినందనలు' అని సచిన్ ఎక్స్ (ట్విటర్)లో పోస్టు పెట్టాడు. 2013లో వాంఖడే వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌తో సచిన్ టెస్టులకు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే.

## టీమ్‌ఇండియా టెస్ట్ కెప్టెన్సీ రేసు నుంచి బుమ్రా ఔట్!




**ఇంటర్నెట్ డెస్క్:** టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో తదుపరి కెప్టెన్ ఎవరనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. టీమ్‌ఇండియా జూన్‌లో ఇంగ్లండ్‌లో అయిదు టెస్ట్‌మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. దీంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇంతకు ముందు వరకు తదుపరి కెప్టెన్‌గా బుమ్రా పేరు ఎక్కువగా వినిపించేది. గతంలో ఈ 'పేస్'గుర్రం మూడుసార్లు టెస్టుల్లో టీమ్‌ఇండియాకు సారథిగా కూడా వ్యవహరించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఒకసారి, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచుల్లో రెండుసార్లు కెప్టెన్సీ బాధ్యతలు మోశాడు. రోహిత్ శర్మ గైర్హాజరీలో పెర్త్ టెస్టులో భారత్‌ను గెలిపించి చరిత్ర సృష్టించాడు. కానీ, ప్రస్తుతం బుమ్రా కెప్టెన్సీ రేసు నుంచి స్వయంగా తప్పుకొన్నట్లు తెలుస్తోంది.

వర్క్‌లోడే కారణం...

జూన్‌లో జరగనున్న ఇంగ్లండ్ సిరీస్‌లో వర్క్‌లోడ్ కారణంగా బుమ్రా పూర్తి మ్యాచ్‌లు ఆడలేడు. ఇటీవల వెన్నెముక గాయం నుంచి కోలుకున్న బుమ్రా పూర్తి సిరీస్ ఆడే అవకాశం లేదు. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ సందర్భంగా గాయపడిన బుమ్రా ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ ఆడలేకపోయిన విషయం తెలిసిందే. ఐపీఎల్‌లోనూ కొన్ని ప్రారంభ మ్యాచ్‌లకు దూరంగా ఉన్నాడు. ఈ పరిస్థితిలో బుమ్రా పూర్తిస్థాయి కెప్టెన్‌గా బాధ్యతలు మోయలేడు.

శుభ్‌మన్ గిల్ వైపు మొగ్గు..!

సెలక్షన్ కమిటీ టీమ్‌ఇండియా టెస్ట్ సారథ్యాన్ని ఇప్పటికే వన్డే ఫార్మాట్‌లో వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న శుభ్‌మన్ గిల్‌కు అప్పగించనున్నట్లు సమాచారం. వైస్ కెప్టెన్‌గా రిషభ్ పంత్‌ను నియమించనున్నట్లు తెలుస్తోంది. అధికారికంగా ప్రకటించడానికి కొన్ని రోజుల సమయం పట్టవచ్చు. మొత్తానికి రోహిత్ శర్మ రిటైర్‌మెంట్ తర్వాత గిల్, పంత్ నేతృత్వంలో టీమ్‌ఇండియాకు టెస్ట్ క్రికెట్‌లో కొత్త శకం ప్రారంభం కానుంది!

ఇంగ్లండ్, ఇండియా టెస్ట్‌మ్యాచ్‌ల షెడ్యూల్

మొదటి టెస్ట్: జూన్ 20 - జూన్ 24 - హెడ్డింగ్లీ

రెండో టెస్ట్: జులై 2 - జులై 6 - ఎడ్జ్‌బాస్టన్

మూడో టెస్ట్: జులై 10 - జులై 14 - లార్డ్స్

నాలుగో టెస్ట్: జులై 23 - జులై 27 - ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్

అయిదో టెస్ట్: జులై 31 - ఆగస్టు 4 - ఓవల్



# నయన్ దూకుడు తగ్గడానికి రీజన్ అతనేనా..?



కోలీవుడ్ లేడీ సూపర్ స్టార్ నయనతార ఈమధ్య కాస్త దూకుడు తగ్గించిందని చెప్పొచ్చు. బాలీవుడ్ లో జవాన్ సినిమా చేసి సూపర్ హిట్ అందుకున్న నయనతార కోలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తుంది. ఐతే ఎందుకో అమ్మడు ఇదివరకు అంత దూకుడు చూపించలేక పోతుంది. అంతేకాదు స్టార్ సినిమా ఆఫర్లు కూడా చాలా తగ్గిపోయాయి. ఇదివరకు అక్కడ టాప్ స్టార్స్ ఒకరు కాకపోతే మరొకరు నయనతారతో సినిమాలు చేస్తుంటారు.

ఆమె డేట్స్ అడ్జెస్ట్ కాకపోయినా సరే టైం ఇచ్చి మరీ ఆమెను తీసుకునే వారు. కానీ ఇప్పుడు పరిస్థితి చూస్తే అలా లేదు. నయనతారకు అవకాశాలు రాకపోవడం వెనక రీజన్ ఆమె ధనుష్ తో పడిన గొడవే అన్న టాక్ ఉంది. నయనతార పెళ్లి డాక్యుమెంటరీ పై ధనుష్ కేసు వేయడంపై తిరిగి నయన్ కూడా అదే రేంజ్ లో ఎటాకింగ్ కి దిగింది. ఐతే ఇక్కడ తప్పు ఎవరిది అన్నది పక్కన పెడితే నయన్ ధనుష్ మధ్య ఉన్న దూరం ఆడియన్స్ కు తెలిసింది. ఈ క్రమంలో ధనుష్ వల్ల నయనతారకు అవకాశాలు రాకుండా అవుతున్నాయి. కారణం అతనా కాదా అన్నది పక్కన పెడితే ధనుష్ తో నయన్ గొడవ ఆమె కెరీర్ మీద ఎఫెక్ట్ పడేలా చేసిందని చెప్పొచ్చు. ధనుష్ తో నయనతార కూడా కలిసి నటించింది. వాళ్లిద్దరు కలిసి నటించినప్పుడు ఎలాంటి గొడవలు లేవు. ఎప్పుడైతే ధనుష్ నిర్మాణంలో చేసిన నాన్ రౌడీ ధాన్ సినిమా క్లిప్ ని తన డాక్యుమెంటరీలో వాడిందో అప్పటి నుంచి ఆమెకు ధనుష్ తో దూరం పెరిగింది. ఇద్దరు ఎదురుపడ్డా పలకరించుకోలేనంతగా పరిస్థితులు వచ్చాయి. ఇలా స్టార్ హీరో స్టార్ హీరోయిన్ ఫైట్ పరిశ్రమకు మంచిది కాదని తెలిసినా కూడా వాళ్లు దాన్ని కొనసాగిస్తున్నారు. ఇక ఇదే దారిలో నయనతారకు రావాల్సిన అవకాశాలు కూడా కొన్ని మిస్ అవుతున్నట్టు తెలుస్తున్నాయి. మరి నయనతార ధనుష్ మధ్య ఈ డిస్టన్స్ ని ఎవరు దగ్గర చేస్తారన్నది చూడాలి. ఎవరికి వారు తమ సినిమాలు చేస్తూ ఉన్నా కూడా నయనతార కెరీర్ లో స్పీడ్ తగ్గిందన్నది మాత్రం ప్రత్యక్షంగా కనిపిస్తుంది.

**జినాల్ జోషి ఒక ఫ్రేమ్ కోసం చాలా గ్లామ్**



**ఆకాంక్ష సింగ్ ఒక ఫ్యాషన్ ట్రెండ్ సెట్టర్ కూడా అయిన బహుముఖ నటి**

# చరణ్, తారక్, ప్రభాస్ లా మహేష్ శ్రమించలేదా?



బాహుబలి సమయంలో ప్రభాస్, రానాలు సినిమా ప్రారంభానికి ముందు ఎలా సన్నధం అయ్యారో తెలిసిందే. ప్రభాస్ డ్యూయెల్ రోల్స్ పోషించాల్సి రావడంతో ఒక పాత్రకు బరువు పెరగడం..మరో పాత్రకు బరువు తగ్గడం జరిగింది. ప్రభాస్ బాడీలో ఈ మార్పు స్పష్టంగా కనిపించింది. అమరేంద్ర బాహుబలిలో కనిపిచండం కోసం భారీ దేహం... మహేంద్ర బాహుబలిలో కనిపించడం కోసం మరోలా శరీరంలో మార్పులు తీసుకురావాల్సి వచ్చింది. అందుకోసం ప్రభాస్ ఎంతో కష్టపడ్డాడు. ఒకకొన దశలో అనారోగ్యానికి గురయ్యాడు. భల్లాల దేవ పాత్ర కోసం రానా కూడా అంతే శ్రమించాల్సి వచ్చింది. భారీ దేహంతో కూడిన శరీరం కోసం తీసుకునే ఆహారంలో మార్పులు, కసరత్తులు చేసే సమయంలో మార్పులు ఇలా ఎన్నో చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత %-%ఆర్ ఆర్ ఆర్%-% సినిమా కోసం రామ్ చరణ్, ఎన్టీఆర్ కూడా అంతే శ్రమిం చారు. బ్రిటీష్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో చరణ్ భారీ దేహం...సిక్స్ ప్యాక్ లుక్ ఆ ట్రాన్స ఫర్మేషన్ చూసే స్టన్ అయ్యారంతా. ప్రభాస్ కష్టమంతా అందులో కనిపించింది. అలాగే ఎన్టీఆర్ కొమారం భీమ్ రోల్ కోసం అంతకు మించి శ్రమించాడు. బరువు మరింతగా తగ్గి సిక్స్ ప్యాక్ లంగోటా లుక్ చూడొచ్చు. అడవి బిడ్డగా తారక్ ఎంతో శ్రమించాడు.

రాజమౌళితో సినిమా అంటే హీరో ఇలా తయారవ్వాల్సి ఉంటుంది. మహేష్ రాజమౌళి సినిమా విషయం బయటకు వచ్చినప్పుడు ఎన్టీఆర్ చేస్తున్నావ్ గా? జక్కన్న తో! సినిమా అంటే ఎలా ఉంటుందోనని ఓ షోలో ఆటపట్టించాడు. మరి మహేష్ అలా రెడీ అయ్యాడా? మిల్క్ బోయ్ ని జక్కన్న అంతగా కష్టపెట్టాడా? అంటే అదెక్కడా కనిపించడం లేదు. లుక్ పరంగా మహేష్ బాడీలో ఎలాంటి కొత్త మార్పులు రాలేదు. %-%గుంటూరు కారం%-% టైమ్ లో ఉన్న వెయిట్ లోనే కొనసాగుతున్నారు. వచ్చిన మార్పు ఏదైనా ఉంది? అంటే అది కేవలం ఒక్క హెయిర్ స్టైల్లో మాత్రమే. అంతకు మించి ఒక్క ఛేంజ్ కూడా మహేష్ లో రాలేదు.

విదేశాల్లో...ఆఫ్రికన్ అడవుల్లో ట్రైనింగ్ తీసుకున్నాడని ప్రచారం జరిగింది. కానీ అలా ట్రైనింగ్ తీసు కుంటే శరీరంలో కొన్ని మార్పులు కనిపిస్తాయి. స్కిన్ టోన్ మారుతుంది. ముఖంలో మార్పులొస్తాయి. కానీ అవెక్కడా మహేష్ లో కనిపించలేదు. దీంతో రాజమౌళి మహేష్ని పెద్దగా కష్టపెట్టినట్లు ఎక్కడా కనిపిం చడం లేదనే టాపిక్ మొదలైంది. మేకోవర్ టార్గెట్ లేకుండానే మహేష్ బరిలోకి దిగడంటున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,